News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :242 | ఖమ్మం | సోమవారం, అక్టోబర్ 5, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

### ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనుల్లో

# వేగం పెంచాలి



- ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనుల్లో షియర్‌జోన్ దాటిన తవ్వకాలు
- 2028 నాటికి పూర్తి చేసేలా ప్రణాళిక
- ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో షియర్‌జోన్‌ను దాటి తవ్వకాలు జరుగుతున్నాయి
- మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు.
- ప్రధాన టన్నెల్‌లో ఇప్పటి వరకు 79 శాతం పనులు పూర్తి
- ఎస్ఎల్‌బీసీ పనుల పురోగతిపై ఆయన సమీక్షించారు.

హైదరాబాద్

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనుల్లో కీలక ముందడుగు పడిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ప్రమాదకరమైన షియర్‌జోన్‌ను దాటి తవ్వకాలు ముందుకు సాగుతున్నాయని చెప్పారు. గత ఐదు నుంచి ఆరు నెలల్లో సుమారు 700 మీటర్ల మేర పనులు పూర్తయ్యాయని వెల్లడించారు. ఎస్?ఎల్?బీసీ పనులపై అధికారులతో మంత్రి ఉత్తమ్ సమీక్ష నిర్వహించారు. వివరాలు 2లో..



### అమెరికా కావాలనే

## ఒంటరి శక్తిగా మారింది

- చైనా ఎదుగుదలతో ప్రపంచంలో కొత్త పోటీ
- అమెరికా, చైనాపై విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ కీలక వ్యాఖ్యలు
- తన విధానాల్లో మార్పు చేసుకొని అమెరికా కావాలనే ఒంటరి శక్తిగా మారిందని స్పష్టం
- అమెరికా- చైనా పోటీతో పరిస్థితులు మారిపోయాయన్న కేంద్ర మంత్రి
- అభివృద్ధి చెందుతున్న దేశాలకు కొత్త అవకాశాలు

## గవర్నర్ కోటాపై

# కాంగ్రెస్ నజర్

- ఎమ్మెల్సీ రేసులో ఉన్నది వీరేనట..!
- తెలంగాణలో మూడు గవర్నర్ కోటా ఎమ్మెల్సీ స్థానాల భర్తీపై కాంగ్రెస్‌లో ఉత్కంఠ
- ఆశావహులు పార్టీ పెద్దలతో పాటు సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ నేతలను కలుస్తున్నట్లు ప్రచారం
- ఈసారి సామాజిక సమీకరణాలకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలుస్తుండగా, రెండు స్థానాలను బీసీలకు కేటాయించే అంశంపై చర్చ
- పద్మశాలి, ముదిరాజు సామాజికవర్గాల నేతల పేర్లు కూడా ప్రముఖంగా వినిపిస్తున్నాయి.



హైదరాబాద్

తెలంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీ స్థానాల భర్తీ అంశం కాంగ్రెస్ పార్టీలో ఆసక్తికరంగా మారింది. మూడు స్థానాల భర్తీకి నోటిఫికేషన్ వెలువడకముందే ఆశావహులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఎమ్మెల్సీ పదవుల కోసం పార్టీ ముఖ్య నేతలతో పాటు ఢిల్లీ స్థాయిలోనూ లాబీయింగ్ మొదలైనట్లు కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. పలువురు నేతలు ఇప్పటికే.. సీఎం రేవంత్ రెడ్డి అపాయిట్‌మెంట్ కోరినట్లు ప్రచారం.. అంతేకాకుండా.. పీసీసీ అధ్యక్షుడితో కూడా సమావేశం అవుతున్నారని పేర్కొంటున్నారు. అయితే.. గవర్నర్ కోటాలో ఖాళీగా ఉన్న మూడు ఎమ్మెల్సీ స్థానాలకు సంబంధించి మరో రెండు రోజుల్లో నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉందనే ప్రచారం జరుగుతోంది. దీంతో ఆశావహులు తమకు అవకాశం దక్కేలా పార్టీ పెద్దలను కలుస్తున్నట్లు సమాచారం
ఈసారి ఎమ్మెల్సీ ఎంపికలో సామాజికవర్గాల సమీకరణలు కీలకంగా మారే అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇటీవల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలను రెడ్డి వివరాలు 2లో..



### రేవంత్ రెడ్డి మన నీళ్లను గిఫ్ట్ ప్యాక్ చేసి

## చంద్రబాబుకు పంపిస్తున్నాడు

- కుప్పంకు నీళ్లిస్తూ పాలమూరు రైతులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపణ
- రాష్ట్రంలో కరవు మండలాలను తక్షణమే ప్రకటించాలని ప్రభుత్వానికి డిమాండ్
- రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ హామీ ఏమైందని సూటి ప్రశ్న
- కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం వల్లే రాష్ట్రంలో కరవు పరిస్థితులని విమర్శలు



## శ్రీవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు..

- శిలాతోరణం వరకు బారులు తీరిన క్యూలైన్లు
- తిరుమలలో కొనసాగుతున్న భక్తుల అధిక రద్దీ
- వైకుంఠం క్యూ కాంప్లెక్స్ నిండి శిలాతోరణం వరకు చేరిన క్యూలైన్లు
- సర్వదర్శనానికి సుమారు 18 గంటల సమయం పడుతుందని అంచనా
- శనివారం శ్రీవారిని 91,296 మంది దర్శించుకోగా, హుండీ ద్వారా రూ.5.06 కోట్ల ఆదాయం

## అమల్లోకి కొత్త

# మున్సిపల్ చట్టం

- ఇకపై సేవలు మరింత సులభం!
- హైదరాబాద్ నగర ప్రజలకు మున్సిపల్ సేవలు మరింత సులభతరం చేసే కొత్త చట్టం అమల్లోకి వచ్చింది.
- ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం 70 ఏళ్ల నాటి జీహెచ్ఎంసీ చట్టం స్థానంలో కోర్ అర్బన్ రీజియన్ చట్టం--2026 తీసుకొచ్చింది.
- అక్టోబర్ 2 నుంచి కొత్త చట్టం అమల్లోకి వచ్చింది




హైదరాబాద్

హైదరాబాద్ నగర ప్రజలకు మున్సిపల్ సేవలు మరింత సులభతరం చేసే కొత్త చట్టం అమల్లోకి వచ్చింది. మున్సిపల్ శాఖను స్వయంగా చూస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి నగర పాలనపై నేరుగా పర్యవేక్షణ సాగించేలా కొత్త వ్యవస్థలో కీలక మార్పులు చేశారు. సీఎం అధ్యక్షతన క్యూర్ అపెక్స్ గవర్నెన్స్ కౌన్సిల్ పనిచేస్తుంది. నగరాభివృద్ధి ప్రాధాన్యాలను ఈ కౌన్సిల్ నిర్ణయిస్తుంది. కార్పొరేషన్లు, పోలీస్, రెవెన్యూ, హెచ్ఎండీఏ, జలమండలి, విద్యుత్, మెట్రో, ఆర్టీసీ, హైడ్రా అధికారులు ఒకే వేదికపై చర్చించి నిర్ణయాలు తీసుకునే వ్యవస్థ కొత్త చట్టంలోకి వచ్చింది. 1955లో పాత మున్సిపల్ చట్టం వచ్చినప్పుడు హైదరాబాద్ జనాభా సుమారు 15 లక్షలు. ఇప్పుడు కోర్ అర్బన్ రీజియన్‌లో దాదాపు 1.3 కోట్ల మంది నివసిస్తున్నారు. నగరం భారీగా విస్తరించింది. వరదలు, ఎండ తీవ్రత, వాయు కాలుష్యం, నీటి కొరత, ట్రాఫిక్, చెరువులు--నాలాల ఆక్రమణలు, ఎత్తైన వివరాలు 2లో..



### కొత్త జాబ్ కార్డుల జారీకి

# లైన్ క్లియర్

- గ్రామీణులకు ఉపాధి కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం
- ఉపాధి హామీ పథకం కింద కొత్త జాబ్ కార్డుల జారీకి ఆమోదం
- కరువు పరిస్థితుల క్రమంలో కొత్త జాబ్ కార్డుల విడుదలకు సిద్ధమైంది

హైదరాబాద్

తెలంగాణలో గ్రామీణ ప్రాంతాల్లో నివసించేవారికి రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ తెలిపింది. వీబీ జీరాంజీ పథకం కింద కొత్తగా జాబ్ కార్డులు మంజూరు చేసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఎల్‌నినో పరిస్థితుల క్రమంలో కొత్త జాబ్ కార్డులు మంజూరుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఎల్‌నినో ప్రభావంతో గతంతో పోలిస్తే సాధారణ వర్షపాతం భారీగా పడిపోయింది. వివరాలు 2లో..



## ఉక్రెయిన్‌లో భారతీయ ఫార్మా కంపెనీపై రష్యా దాడి.. ఒకరి మృతి

- ఉక్రెయిన్‌లో భారతీయ ఫార్మా కంపెనీపై రష్యా డ్రోన్ల దాడి
- సుమీ నగరంలోని కుసుమ్ గ్రూప్ ప్లాంట్ దాదాపు ధ్వంసం
- దాడిలో ఒకరు మృతి, పలువురికి తీవ్ర గాయాలు
- దాదాపు రూ.400 కోట్ల నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనా

# అమల్లోకి కొత్త మున్సిపల్ చట్టం

-మొదటిపేజీ తరువాయి

భవనాల్లో అగ్నిప్రమాదాల ముప్పు వంటి కొత్త సవాళ్లు వచ్చాయి. ఈ మార్పులకు అనుగుణంగా నగర పాలనా వ్యవస్థను మార్చేందుకు ప్రభుత్వం కొత్త చట్టాన్ని తీసుకొచ్చింది. మూడు కార్పొరేషన్ల ప్రస్తుత సరిహద్దులు మాత్రం మారవు. మేయర్, డిప్యూటీ మేయర్, స్టాండింగ్ కమిటీ, కమిషనర్, వార్డు కమిటీ వ్యవస్థ కొనసాగుతుంది. ఐదేళ్ల పదవీకాలం కూడా యథాతథంగా ఉంటుంది.

**ఇంటి రిజిస్ట్రేషన్‌తోనే మ్యుటేషన్?**

ఇంటి కొనుగోలు తర్వాత మ్యుటేషన్‌కు కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరాన్ని కొత్త చట్టం తగ్గించనుంది. రిజిస్ట్రేషన్ పూర్తయిన వెంటనే మ్యూటేషన్ ఆటోమేటిక్‌గా కొనసాగుతుంది. ప్రతి ఆస్తికి ఇంటిగ్రేటెడ్ ప్రాపర్టీ ఐడెంటిటీ కోడ్ ఇస్తారు. ఆస్తికి సంబంధించిన మున్సిపల్ వివరాలన్నీ ఈ గుర్తింపు సంఖ్యతో అనుసంధానమవుతాయి. ఆస్తిపన్ను, నీటి బిల్లు, మురుగునీటి ఛార్జీలు, పారిశుద్ధ్య బకాయిలను కలిపి 'క్యూర్--1' పేరుతో ఒకే బిల్లు ఇస్తారు. మున్సిపల్ సేవలు, అనుమతులు, లైసెన్సులను ఒకే పోర్టల్ ద్వారా పొందే విధానం వస్తుంది.

**ఆస్తిపన్ను పెంపుపై పరిమితి**

ఈ కొత్త చట్టంలో ఆస్తిపన్ను విధానంలో కీలక మార్పు చేశారు. ఇక వార్షిక అద్దె విలువకు బదులుగా రిజిస్ట్రేషన్ శాఖ నిర్ణయించే గైడ్‌లైన్ విలువ ఆధారంగా పన్ను లెక్కిస్తారు. 375 చదరపు అడుగుల వరకు ఉన్న ఆస్తులకు రూ.101 నామమాత్రపు పన్నే కొనసాగుతుంది. మిగతా నివాస ఆస్తులకు గైడ్‌లైన్ విలువపై 0.10 శాతం నుంచి 0.50 శాతం మధ్య రేటును ఆయా కార్పొరేషన్లు నిర్ణయిస్తాయి. నివాసేతర ఆస్తులకు 0.20 శాతం నుంచి 2 శాతం మధ్య రేటు ఉంటుంది. కొత్త రేట్లు ఖరారయ్యే వరకు నివాస ఆస్తులకు 0.15 శాతం వర్తిస్తుంది. నివాసేతర ఆస్తులకు 0.75 శాతం రేటు ఉంటుంది. కొత్త విధానంతో ఒక్కసారిగా పన్ను భారం పెరకుండా పరిమితులు విధించారు. గత ఏడాది పన్నుతో పోలిస్తే ఏ సంవత్సరంలోనూ పెరుగుదల 10 శాతం దాటదు. ప్రస్తుతం రూ.10 వేల ఆస్తిపన్ను చెల్లిస్తున్న వ్యక్తి మొదటి ఏడాది గరిష్ఠంగా రూ.11 వేలే చెల్లిస్తారు.

**భవన అనుమతుల్లో ఆలస్యానికి చెక్**

భవన అనుమతుల ప్రక్రియ పూర్తిగా ఆన్‌లైన్‌లో సాగుతుంది. నిర్ణీత సమయంలో అధికారులు నిర్ణయం తీసుకోకపోతే దరఖాస్తు పైస్థాయికి వెళ్తుంది. నిర్ణయం రాని సందర్భాల్లో డీమ్డ్ అప్రూవల్‌కు చట్టం అవకాశం ఇస్తోంది. లైసెన్సింగ్ విధానాన్ని కూడా సులభతరం చేశారు. రాత్రివేళల్లో ఎక్కువ సమయం వ్యాపార కార్యకలాపాలు కొనసాగే నైట్ ఎకానమీ జోన్లను ప్రభుత్వం ప్రకటించనుంది. చిన్న ఉల్లంఘనలకు క్రిమినల్ కేసులు పెట్టే పాత విధానంలోనూ మార్పు వస్తుంది. చాలా ఉల్లంఘనలకు సివిల్ జరిమానాలు ఉంటాయి. ముందుగా షోకాజ్ నోటీసు ఇస్తారు. ఆ తర్వాతే జరిమానాపై నిర్ణయం తీసుకుంటారు.

**రోడ్డు తవ్వాలంటే.. కమిటీ ఓకే చెప్పాలి**

నగరంలో ఒక శాఖ వేసిన రోడ్డును మరో శాఖ కొద్ది రోజులకే తవ్వే పరిస్థితులకు చెక్ పెట్టేలా కొత్త వ్యవస్థ వస్తోంది. యుటిలిటీ కోఆర్డినేషన్ కమిటీ రోడ్డు తవ్వకాలపై శాఖల మధ్య సమన్వయం చేస్తుంది. ట్రాఫిక్ నిర్వహణకు క్యూర్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ అండ్ రోడ్ సేఫ్టీ అథారిటీ పనిచేస్తుంది. ఫుట్‌పాత్‌లు, పాదచారుల క్రాసింగ్‌లు, కర్బ్ ర్యాంపులు, వీధి దీపాలు, ట్రాఫిక్ సిగ్నల్లపై ప్రత్యేక దృష్టి ఉంటుంది. పాఠశాలల వద్ద సేఫ్ స్కూల్ జోన్లు ఏర్పాటు చేసే అవకాశం కూడా కొత్త చట్టంలో ఉంది.

**చెరువులు.. నాలాలకు మరింత రక్షణ**

చెరువులు, నాలాలు, పార్కులు, బహిరంగ ప్రదేశాల పరిరక్షణకు కొత్త చట్టం ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చింది. చెరువు, నాలా, ఇతర జలవనరుల్లో మురుగునీరు లేదా కాలుష్య వ్యర్థాలను వదలరాదు.చెరువులు, నాలాలు, పార్కులు, బహిరంగ ప్రదేశాల్లో ఆక్రమణలు, వ్యర్థాలపై చర్యలకు హైడ్రాకు చట్టబద్ధమైన బలం లభిస్తుంది. నిర్మాణ వ్యర్థాలను అనుమతి లేకుండా పారేస్తే కఠిన జరిమానా ఉంటుంది. నాలా, చెరువు, ఫుట్‌పాత్‌పై పారేస్తే జరిమానా రెట్టింపు అవుతుంది. నిర్దేశిత విస్తీర్ణం దాటిన భవనాల్లో వర్షపు నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలి. పర్యావరణహిత చర్యలు తీసుకునే ఆస్తులకు అదనపు ఆస్తిపన్ను రాయితీ ఇచ్చే అవకాశం ఉంది.

**విపత్తులకు శాశ్వత ప్రణాళిక**

కోర్ అర్బన్ రీజియన్ మొత్తానికి ఒకే విపత్తు నిర్వహణ ప్రణాళిక ఉంటుంది. క్యూర్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ విపత్తుల నివారణ, ముందస్తు సన్నద్ధత, స్పందన, పునరుద్ధరణ చర్యలను సమన్వయం చేస్తుంది. హైడ్రా విపత్తు స్పందన సంస్థగా పనిచేస్తుంది. ఎత్తైన భవనాలు సహా నిర్దేశిత భవనాలకు ఫైర్ ఆడిట్ సర్టిఫికెట్‌ను తప్పనిసరి చేసే అవకాశం ఉంటుంది. ప్రమాద స్థాయిని బట్టి తనిఖీలు చేపడతారు. ప్రాణాలకు తక్షణ ముప్పు ఉన్న భవనాన్ని లోపాలు సరిచేసే వరకు సీల్ చేయవచ్చు. వీధులు, పార్కులు, బస్‌స్టాప్‌లు, రవాణా కేంద్రాల్లో తగిన వెలుతురు ఉండేలా చర్యలు తీసుకోవాలి. మార్కెట్లు, రవాణా ప్రాంతాలు, ఇతర బహిరంగ ప్రదేశాల్లో సీసీ కెమెరాల నిఘాకు చట్టం ప్రాధాన్యం ఇచ్చింది.

**మహిళలు.. వృద్ధులు.. గిగ్ కార్మికులపై దృష్టి**

మహిళలు, ట్రాన్స్‌జెండర్లు, దివ్యాంగులు, చిన్నారులు, వృద్ధుల అవసరాలను నగర మౌలిక వసతుల్లో పరిగణనలోకి తీసుకోవాలని కొత్త చట్టం చెబుతోంది. జెండర్ ఇన్‌క్లూజన్ సెల్ ఏర్పాటు చేస్తారు. ప్రతి కార్పొరేషన్‌లో ట్రాన్స్‌జెండర్ సమాజం నుంచి ఒకరికి ప్రాతినిధ్యం ఉంటుంది. గిగ్, ప్లాట్‌ఫాం కార్మికులకు విశ్రాంతి ప్రదేశాలు, పారిశుద్ధ్య సదుపాయాలు, పార్కింగ్, ఛార్జింగ్ పాయింట్లు ఏర్పాటు చేసే అవకాశం ఉంది. వీధి వ్యాపారులకు వెండింగ్ జోన్లలో మౌలిక సదుపాయాలు అందించవచ్చు.

**కాలం చెల్లిన నిబంధనలకు తెర**

70 ఏళ్ల నాటి చట్టంలో వందకు పైగా కాలం చెల్లిన నిబంధనలు ఉన్నాయి. టాంగాలు, జట్కాలు, ఎద్దుల బండ్లు, గుర్రాలు, ఒంటెలు, ఏనుగులపై పన్నుల ప్రస్తావన కూడా పాత చట్టంలో ఉంది. నగరంలోకి వచ్చే సరుకుపై ఆక్ట్రాయ్ వసూలు, ఆవిరి విజిల్ వాడకంపై అనుమతి, ఐదు నుంచి ఇరవై రూపాయల జరిమానాలు వంటి పాత నిబంధనలకు కొత్త చట్టం ముగింపు పలికింది.

# గవర్నర్ కోటాపై కాంగ్రెస్ నేతల నజర్

-మొదటిపేజీ తరువాయి

సామాజికవర్గానికి కేటాయించిన నేపథ్యంలో.. గవర్నర్ కోటాలో బీసీ సామాజికవర్గాలకు ప్రాతినిధ్యం కల్పించాలనే ఆలోచనలో పార్టీ నాయకత్వం ఉన్నట్లు తెలుస్తోంది

**రెండు స్థానాలు బీసీలకు**

మూడు గవర్నర్ కోటా ఎమ్మెల్సీ స్థానాల్లో రెండింటిని బీసీ సామాజికవర్గాలకు కేటాయించే అంశంపై కాంగ్రెస్‌లో చర్చ జరుగుతున్నట్లు సమాచారం. సామాజిక సమీకరణాలతో పాటు పార్టీకి రాజకీయంగా ఉపయోగపడే నేతలను ఎంపిక చేయాలనే ఆలోచనలో నాయకత్వం ఉన్నట్లు తెలుస్తోంది.

**పద్మశాలి కోటాపై సిరిసిల్ల సభలోనే హామీ**

పద్మశాలి సామాజికవర్గానికి ఎమ్మెల్సీ అవకాశం కల్పించే అంశంపై ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి సిరిసిల్ల సభలో కీలక ప్రకటన చేసిన విషయం చర్చనీయాంశంగా మారింది. పద్మశాలి సామాజికవర్గానికి చెందిన వ్యక్తిని పెద్దల సభకు పంపుతామని సిరిసిల్ల సభ వేదికగా సీఎం హామీ ఇచ్చిన నేపథ్యంలో.. గవర్నర్ కోటా ఎమ్మెల్సీ స్థానాల్లో ఒకటి ఆ సామాజికవర్గానికి దక్కే అవకాశం ఉందనే చర్చ కాంగ్రెస్‌లో మొదలైంది. పద్మశాలి కోటాలో మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్, పున్న కైలాష్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. సీఎం హామీ నేపథ్యంలో ఈ ఇద్దరి పేర్లపై పార్టీ వర్గాల్లో ఆసక్తి నెలకొంది

**ముదిరాజు కోటాలో ఎమ్మెల్సీ పదవి..**

మరో ఎమ్మెల్సీ స్థానాన్ని ముదిరాజు సామాజికవర్గానికి కేటాయించే అంశాన్ని కాంగ్రెస్ నాయకత్వం పరిశీలిస్తున్నట్లు సమాచారం. రాష్ట్రంలో ముదిరాజు సామాజికవర్గం గణనీయమైన జనాభాను కలిగి ఉండటంతో ఆ వర్గానికి ప్రాతినిధ్యం కల్పించాలనే ఆలోచన పార్టీలో ఉన్నట్లు తెలుస్తోంది.

ముదిరాజు కోటాలో మెదక్ ఎంపీ అభ్యర్థి గా పోటీ చేసిన



నీలం మధు పేరు ప్రధానంగా వినిపిస్తోంది. ఇప్పటికే పీసీసీ అధ్యక్షుడు, ఏఐసీసీ ముఖ్య నేతలను కలిసి ఎమ్మెల్సీ అవకాశం కోసం తన ప్రయత్నాల్లో ఉన్నారు. అయితే ఎంపీ ఎన్నికల తర్వాతా నీలం మధుకు సీఎం హామీ ఇచ్చినట్లుగా తెలుస్తోంది. ముదిరాజ్ సామాజిక వర్గానికి పెద్దపీఠ వేయాలని భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. ఇది కనుక వర్కౌట్ అవుతుందా లేదా చూడాల్సి ఉంది.

**బీసీ కోటాలో పలువురి పేర్లు**

బీసీ కోటాలో ఎమ్మెల్సీ పదవి కోసం పలువురు నేతల పేర్లు పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. చనగాని దయాకర్, సత్తు మల్లేశ్, కౌశిక్ యాదవ్ పేర్లు కూడా పార్టీలో చర్చకు వస్తున్నట్లు సమాచారం..

**మూడో సీటుపై ఆసక్తికర సమీకరణం..**

మూడు స్థానాల్లో మూడో సీటును రెడ్డి సామాజికవర్గానికి కేటాయించే పరిస్థితి వస్తే ఆర్టీఐ కమిషనర్ అయోధ్యారెడ్డి పేరు కూడా రేసులోకి వచ్చే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. మొత్తంగా గవర్నర్ కోటా ఎమ్మెల్సీ స్థానాల భర్తీ కాంగ్రెస్‌లో కొత్త రాజకీయ సమీకరణాలకు తెరతీస్తోంది. సామాజికవర్గాల ప్రాతినిధ్యం, పార్టీ విధేయత, రాజకీయ సమీకరణాలు.. ఈ అంశాల ఆధారంగా తుది ఎంపిక ఉండే అవకాశం ఉందని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

నోటిఫికేషన్ వెలువడిన తర్వాత ఆశావహుల జాబితాపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది. దీంతో గవర్నర్ కోటా ఎమ్మెల్సీ స్థానాలపై కాంగ్రెస్‌లో ఉత్కంఠ కొనసాగుతోంది.

# ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ పనుల్లో వేగం పెంచాలి

-మొదటిపేజీ తరువాయి



43.968 కిలోమీటర్ల ప్రధాన టన్నెల్‌లో ఇప్పటివరకు 79 శాతం పనులు పూర్తికాగా మరో 9.1 కిలోమీటర్ల తవ్వకాలు మిగిలి ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్? కుమార్? రెడ్డి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.

ప్రస్తుతం రోజుకు 7 నుంచి 7.5 మీటర్ల మేర పనులు జరుగుతున్నాయని, అదనపు డ్రిల్లింగ్ బూమర్, ఎలక్ట్రిక్ లోడర్లు, ఆధునిక ఎక్స్‌కవేటర్లను అందుబాటులోకి తీసుకురానున్నట్లు పేర్కొన్నారు. జర్మనీ నుంచి అక్టోబర్ చివరికి లోకోమోటివ్ రానుందని, దీంతో టన్నెల్‌లో తవ్విన మట్టిని వేగంగా బయటకు తరలించే అవకాశం ఉంటుందని తెలిపారు. గతంలో 48 గంటలు పట్టిన నిర్మాణ సైకిల్ ప్రస్తుతం 20--24 గంటలకు తగ్గిందని, దాన్ని సుమారు 10 గంటలకు తగ్గించి పనుల వేగం పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. మే--జూన్ 2028 నాటికి టన్నెల్-1 బ్రేక్‌త్రూ పూర్తి చేసి జూన్ 2028 నాటికి నీటిని అందించేలా పనులు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కార్మికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ పనులు కొనసాగించాలని సూచించారు.

**ప్రత్యేక బృందంతో పర్యవేక్షణ**

ఎస్?ఎల్బీసీ సొరంగం పనులు మళ్లీ వేగం పుంజుకుంటున్నాయి. గతంలో జరిగిన ప్రమాదం అనంతరం కొంతకాలం నిలిచిపోయిన పనులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొద్ది నెలల క్రితం తిరిగి ప్రారంభించింది. టన్నెల్ పనులను పూర్తి చేయడంలో వేగంతో పాటు భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించిన విషయం తెలిసిందే. ఎస్?ఎల్?బీసీ సొరంగం పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. సైన్యంలో సొరంగాల నిర్మాణంలో పనిచేసిన నిపుణుడు కల్నల్ పరీక్షిత్ మెహ్రా వీటిని ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నారు. సొరంగం పనులు వేగవంతం చేసేందుకు అత్యాధునిక త్రీఆర్మ్ బూమర్ యంత్రాన్ని రంగంలోకి దించారు. జపాన్ నుంచి సుమారు రూ.15 కోట్ల వ్యయంతో ఈ యంత్రంను తీసుకొచ్చారు. ఇప్పటివరకు సొరంగం ఎగువ, దిగువ భాగాల్లో వేర్వేరుగా తవ్వకాలు చేపట్టాల్సి వచ్చేది. త్రీఆర్మ్ బూమర్ అందుబాటులోకి రావడంతో ఒకేసారి పూర్తి భాగాన్ని తవ్వే అవకాశం ఏర్పడింది. సుమారు 10 మీటర్ల వ్యాసంతో సొరంగం తవ్వే సామర్థ్యం ఈ త్రీఆర్మ్ బూమర్ యంత్రానికి ఉంది.

## రేవంత్ రెడ్డి మన నీళ్లను గిఫ్ట్ ప్యాక్ చేసి చంద్రబాబుకు పంపిస్తున్నాడు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ నీళ్లను గిఫ్ట్ ప్యాక్ చేసి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు పంపిస్తున్నారంటూ తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన ఆరోపణలు చేశారు. కృష్ణా నది జలాలు పొరుగు రాష్ట్రంలోని కుప్పంకు వెళుతున్నాయని, కానీ మన మహబూబ్‌నగర్ రైతులకు మాత్రం చుక్క నీరు అందడం లేదని ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత మూడేళ్లలో ఏ ఒక్క నీటిపారుదల ప్రాజెక్టుపై శ్రద్ధ పెట్టకపోవడం వల్లే రాష్ట్రం నేడు కరవుతో అల్లాడుతోందని విమర్శించారు. ఆదివారం బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో కవిత మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో కరవు పరిస్థితులు తీవ్రంగా ఉన్నాయని, ప్రభావిత మండలాలను ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని ఆమె డిమాండ్ చేశారు. ఎల్ నినో ప్రభావంపై శాస్త్రవేత్తలు ముందుగానే హెచ్చరించినా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, నివారణ చర్యలు చేపట్టడంలో విఫలమైందని ధ్వజమెత్తారు. ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశంలో కూడా కరవు మండలాలను ప్రకటించకపోవడం రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తేటతెల్లం చేస్తోందన్నారు. "నార్లాపూర్ రిజర్వాయర్‌పై కొంతైనా ఖర్చు చేసి ఉంటే, ఈరోజు దాన్ని నింపుకొని కల్వకుర్తి ఆయకట్టుకైనా నీరందించే అవకాశం ఉండేది. దానివల్ల భూగర్భ జలాలు కూడా పెరిగేవి" అని కవిత అభిప్రాయపడ్డారు. కృష్ణా, గోదావరి నదుల్లో నీళ్లు అందుబాటులో ఉన్నప్పటికీ.. పాలమూరు-రంగారెడ్డి వంటి ఎత్తిపోతల పథకాలను నింపకుండా మన నీటిని ఏపీకి తరలిస్తున్నారని ఆరోపించారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు కేవలం 6-7 గంటల కోతలతో సరిపెడుతున్నారని మండిపడ్డారు. విద్యుత్ కోతల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వ్యవసాయానికే కాకుండా హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రధాన పట్టణాల్లోనూ తాగునీటి ఎద్దడి మొదలైందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. కరవుతో నష్టపోతున్న రైతులకు, ప్రజలకు తమ పార్టీ అండగా ఉంటుందని, 60 నియోజకవర్గాల్లో పార్టీ ఇన్‌చార్జ్‌లు క్షేత్రస్థాయిలో పనిచేస్తారని కవిత భరోసా ఇచ్చారు.

## కొత్త జాబ్ కార్డుల జారీకి లైన్ క్లియర్..



-మొదటిపేజీ తరువాయి

దీని వల్ల రైతులు పంట సాగుకు దూరం కావడంతో కరువు పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్రంలోని 18 జిల్లాల్లోని 265 మండలాల్లో కరువు ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితుల కారణంగా పంట సాగు తగ్గిపోవడం, కూలీలకు పని లేకపోవడంతో గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు అధికారులు గుర్తించారు. దీంతో అలాంటివారికి ఉపయోగపడేందుకు కొత్త జాబ్ కార్డులు మంజూరు చేయాలని నిర్ణయం తీసుకుంది. దరఖాస్తు చేసుకున్నవారికి 15 రోజుల్లో జాబ్ కార్డు అందించేలా ప్రణాళికలు రచించింది. దీని వల్ల వారికి వెంటనే ఉపాధి లభించనుంది. ప్రస్తుతం రాష్ట్రంలో 52.46 కుటుంబాల్లోని 1.08 కోట్ల మందికి జాబ్ కార్డులు ఉన్నాయి. కరువు పరిస్థితుల క్రమంలో కొత్తగా ఉపాధి పొందాలనుకునేవారికి జాబ్ కార్డులు జారీ చేయనున్నారు. దీని వల్ల గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఆదాయం లభించనుంది. ఉపాధి అవసరం ఉన్నవారిని గుర్తించి ఈ పథకంలో నమోదు చేయించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖలను ప్రభుత్వం ఆదేశించింది.

ఈ పథకంలో చేరాలంటే 18 ఏళ్లు తప్పనిసరిగా నిండి ఉండాలి. దరఖాస్తు ఫారంను పూర్తి చేసి ఆధార్ కార్డ్ జిరాక్స్, ఫొటోను జత చేయాలి. ఆ తర్వాత దరఖాస్తును ఫారంను మీ గ్రామ పంచాయతీ కార్యదర్శికి సమర్పించాల్సి ఉంటుంది. పంచాయతీ కార్యదర్శి పరిశీలన అనంతరం మీ దరఖాస్తును మండల కార్యాలయానికి పంపిస్తారు. ఎంపీడీవో దరఖాస్తును పరిశీలించి మీ అర్హతలను తనిఖీ చేస్తారు. అర్హతలు ఉంటే జాబ్ కార్డు జారీ చేస్తారు. అనంతరం మీకు ఈ జాబ్ కార్డును అందిస్తారు. దరఖాస్తు చేసుకున్న 15 రోజుల్లోగా జాబ్ కార్డు అందించాలని ప్రభుత్వం నిబంధనలు విధిస్తోంది.

ప్రతి గ్రామం నుంచి రోజుకు 100 నుంచి 150 మందికి ఉపాధి కల్పించేలా చర్యలు చేపట్టాలని పంచాయతీరాజ్ శాఖ నిర్ణయించింది. దీని వల్ల గ్రామీణులకు ఉపాధి లభిస్తుందని తెలిపింది. అయితే కేంద్రం వీబీ జీరాంజీ పథకంలో అనేక మార్పులు చేసింది. పనిదినాలతో పాటు కనీస వేతనాన్ని కూడా పెంచింది. వారం రోజుల్లో డబ్బులు క్రెడిట్ చేసేలా కొత్త మార్గదర్శకాలు రూపొందించింది. రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో కేంద్రం ఈ స్కీమ్ అమలు చేస్తోంది.

## విద్యార్థులకు అల్పాహారం కోసం కమ్యూనిటీ కిచెన్



**సూర్యాపేట:** జిల్లాలోని 1,029 ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో చదువుతున్న సుమారు 60 వేల మంది విద్యార్థులకు ప్రతిరోజూ అల్పాహారం అందించేందుకు మునగాల మండలంలో రూ. 9.60 కోట్లతో అత్యాధునిక కమ్యూనిటీ కిచెన్ ఏర్పాటు చేయనుంది ప్రభుత్వం. ఈ ప్రాజెక్టుకు అక్టోబర్ 6న మధ్యాహ్నం 12 గంటలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. మునగాల మండలంలో జాతీయ రహదారి పక్కన, మునగాల--మాధారం మధ్య ఎంపిక చేసిన స్థలంలో ఈ కేంద్రీకృత వంటశాలను నిర్మించనున్నారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులకు ఒకే కేంద్రం నుంచి ఆహారం తయారు చేసి, ప్యాకింగ్, రవాణా, పంపిణీ చేసే విధంగా ప్రాజెక్టును రూపొందిస్తున్నారు. దేశంలోనే అత్యాధునిక సదుపాయాలతో ఈ వంటశాలను అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ కమ్యూనిటీ కిచెన్ నిర్మాణానికి సింగరేణి కంపెనీ రూ. 9.60 కోట్ల విరాళం అందించింది. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి చేసిన విజ్ఞప్తుల మేరకు సింగరేణి ఈ నిధులను సమకూర్చినట్లు మంత్రి తెలిపారు. విద్యార్థులకు నేరుగా ప్రయోజనం చేకూర్చే ఈ కార్యక్రమానికి సహకరించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సింగరేణి కంపెనీకి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎదుల్లగూడెం గ్రామపంచాయతీకి వీధిలైట్ల బహుకరణ.



సికే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 4.
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ఎదుల్లగూడెం గ్రామపంచాయతీకి గూడూరు జంగారెడ్డి తన సొంత నిధులతో 30 వీధిలైట్లను బహుకరించారు.
ఈ సందర్భంగా వీధిలైట్లను గ్రామ సర్పంచ్ కొంతం శ్రీనుకు జంగారెడ్డి అందజేశారు. వీధిలైట్లను సొంత నిధులతో అందించిన దాత గూడూరు జంగారెడ్డిని సర్పంచ్, వార్డు సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొలను విజయ వెంకట్ రెడ్డి, వార్డు సభ్యులు మునుకుంట్ల భవాని భానుచందర్, మునుకుంట్ల శీను, గుమ్మడి జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే కాసర్ల బుచ్చిరెడ్డి, కాసర్ల శంకర్ రెడ్డి, కాసర్ల శివతో పాటు గ్రామ పెద్దలు పాల్గొని జంగారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఆగ్రోస్ యూనియన్ అధ్యక్షుడిగా గంగాధరి దేవేందర్ ఎన్నిక




సి.కె. న్యూస్ -- వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు । అక్టోబర్ 4:యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం లింగరాజుపల్లి గ్రామానికి చెందిన గంగాధరి దేవేందర్‌ను ఆగ్రోస్ యూనియన్ సభ్యులు అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.
ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు గంగాధరి దేవేందర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్షుడిగా ఎన్నుకున్న యూనియన్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి తనవంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు. ఆగ్రోస్ యూనియన్‌ను మరింత బలోపేతం చేసేందుకు సభ్యుల సహకారంతో పనిచేస్తానని దేవేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆగ్రోస్ యూనియన్ సభ్యులు పాల్గొని నూతన అధ్యక్షుడు గంగాధరి దేవేందర్‌కు అభినందనలు తెలిపారు.

## సీఎం రిలీఫ్ పేదలకు వరం, చెక్కును అందజేసిన, బిజెపి మండల్ అధ్యక్షులు



అక్టోబర్ 04 సీ కే న్యూస్ చేగుంట:మాసాయిపేట మండలంలోని చెట్ల తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన బట్టి యాదగౌడ్ కి, మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు సహకారంతో మంజూరైన (33000) రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మాసాయిపేట మండల బీజేపీ అధ్యక్షులు ములుగు నాగేందర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమం లో ఎస్సీ మోర్చా అధ్యక్షులు ఆకారం బాబు, పోతనశెట్టిపల్లి సర్పంచ్ ఉప్పల ప్రశాంత్, మండల ప్రధాన కార్యదర్శి ఏశం నవీన్ యాదవ్ తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ నాయకుడు మామిళ్ళపల్లి సతీష్ గారి తండ్రి గారు మామిళ్ళపల్లి వెంకటేశ్వరరావు దశదినకర్మకు హాజరై వారి చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన

ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మధిర నియోజకవర్గ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు



మధిర అక్టోబర్ 04 (సికె న్యూస్)ప్రతినిధి. మధిర లో కమల్ రాజు తో పాటుగా మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు రావూరి శ్రీనివాసరావు, బొగ్గుల భాస్కర్ రెడ్డి, అరిగ శ్రీనివాసరావు, మధిర మేజర్ సొసైటీ మాజీ అధ్యక్షులు బిక్కి కృష్ణ ప్రసాద్ మధిర మున్సిపాలిటీ 19 వ వార్డు బి ఆర్ ఎస్ కౌన్సిలర్ యన్నంశెట్టి వెంకట అప్పారావు మధిర శివాలయం మాజీ అధ్యక్షులు వంకాయలపాటి నాగేశ్వరరావు, పరిశ శ్రీనివాసరావు, చీదిరాల రాంబాబు, అబ్దుల్ ఖురేషి తదితరులు పాల్గొని వారి ఆత్మకు శాంతి చేకూరాలని శ్రద్ధాంజలి ఘటించారు.

# సిద్దాపూర్ డంపింగ్ యార్డు జీవో 641 రద్దు చేయాలి

- మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్
- నిరవధిక నిరాహార దీక్షలకు మద్దతు తెలిపిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



షాద్నగర్ నియోజకవర్గం కొత్తూర్ సి కె న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 04 :సిద్దాపూర్ గ్రామంలో ఎకో టౌన్ పేరుతో ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 641ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిద్దాపూర్ డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాట జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక నిరాహార దీక్షలకు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మద్దతు తెలిపారు. దీక్షా శిబిరాన్ని సందర్శించి ఉద్యమకారులకు సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ విజయ్ హాజరుకాగా, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ... డంపింగ్ యార్డు ఏర్పాటుతో ప్రజల ఆరోగ్యం, పర్యావరణం, భూగర్భ జలాలకు తీవ్ర ముప్పు వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే పరిసర ప్రాంతాల్లో భూగర్భ జలాల కాలుష్య సమస్యలు ఉన్నాయని, ప్రజలకు నష్టం కలిగించే డంపింగ్ యార్డు ఏర్పాటును ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల అభిప్రాయాలకు గౌరవం ఇచ్చి జీవో 641ను రద్దు చేయాలని, ప్రజల న్యాయమైన పోరాటానికి తన సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ రాంబల్ నాయక్, కన్వీనర్ పినపాక ప్రభాకర్, సామాజికవేత్త వనమాల, జేఏసీ నాయకులు, వివిధ పార్టీల నాయకులు, యువత, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సిద్దాపూర్ డంపింగ్ యార్డు జీవో 641 రద్దు చేయాలి

- ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ విజయ్ చేతుల మీదుగా నిరవధిక నిరాహార దీక్షలు ప్రారంభం
- ఉద్యమానికి సంఘీభావం తెలిపిన బీజేపీ నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



షాద్నగర్ నియోజకవర్గం కొత్తూర్ సిటీ న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 04:రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం సిద్దాపూర్ గ్రామంలో ఎకో టౌన్ పేరుతో తీసుకొచ్చిన జీవో 641ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిద్దాపూర్ డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాట జాయింట్ యాక్షన్ కమిటీ (ఎస్‌డీవీపీ జేఏసీ) ఆధ్వర్యంలో ఆదివారం నిరవధిక నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి. ప్రముఖ ప్రజా ఉద్యమ నాయకుడు ప్రొఫెసర్ హరగోపాల్ దీక్షా శిబిరాన్ని ప్రారంభించగా, ప్రొఫెసర్ విజయ్, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, బీజేపీ నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొని ఉద్యమానికి సంఘీభావం తెలిపారు.
ఈ సందర్భంగా ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా డంపింగ్ యార్డు ఏర్పాటుకు చర్యలు చేపట్టడం సరికాదన్నారు. ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ప్రజల ఆందోళనలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని సమస్యకు పరిష్కారం చూపాలని సూచించారు.
ప్రొఫెసర్ విజయ్ మాట్లాడుతూ యువత ఉద్యమంలో చురుగ్గా పాల్గొనాలని, గ్రామగ్రామాన ప్రజలను చైతన్యవంతులను చేసి పోరాటాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.
మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, పౌర హక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి తిరుమలయ్య తదితరులు మాట్లాడుతూ జీవో 641ను రద్దు చేసే వరకు పార్టీలకు అతీతంగా ప్రజలంతా ఐక్యంగా పోరాడాలని అన్నారు. బీజేపీ నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ సిద్దాపూర్ డంపింగ్ యార్డు వ్యతిరేక ఉద్యమానికి తన సంపూర్ణ సంఘీభావం ప్రకటించారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం అన్ని వర్గాలు కలిసికట్టుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో జేఏసీ కమిటీ చైర్మన్ రాంబాల్ నాయక్, జేఏసీ నాయకులు పిన్నపాక ప్రభాకర్, తిరుమలయ్య, రవీంద్రనాథ్, మాజీ జెడ్పీటీసీ సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ వడ్డే బాలయ్య, మాజీ సర్పంచ్ కృష్ణయ్య, బారకంపల్లి సర్పంచ్ శివ, బీజేపీ నాయకులు ప్రతాపరెడ్డి, హరికృష్ణ చారి, మల్లేష్, వంశీ చారి, పిప్పల చిన్న, కార్తీక్, వి. మహేందర్ తదితరులు పాల్గొన్నారు.
నిరవధిక నిరాహార దీక్షల్లో కోడిచెర్ల తండాకు చెందిన రజిత, ఎస్‌డీవీపీ జేఏసీ గ్రామ కమిటీ అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జి. శ్రీధర్ ఆచారి, భయం తండా అధ్యక్షుడు నాగేష్ నాయక్, కే. సురేష్, వి. మల్లేష్, జి. నవీన్, కే. శ్రీకాంత్, మహేందర్, శ్రీచరణ్ చారి, ప్రమోద్, చాకలి యాదగిరి, జి. మహేష్, రమేష్, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
జీవో 641 రద్దు అయ్యే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని, ప్రజల హక్కులు, గ్రామాల భవిష్యత్తు పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాటం చేస్తామని జేఏసీ నాయకులు స్పష్టం చేశారు

## మూడు రంగుల జెండా పట్టి సింహమోలే కదిలిన షాద్నగర్ ఎమ్మెల్యే



- భారీ ఊరేగింపుతోపై బయలుదేరిన వీర్లపల్లి శంకర్
- శంషాబాద్ కు బయలుదేరిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..
- కాంగ్రెస్ నినాదాలతో హుషారెక్కిన నేతలు, కార్యకర్తలు..
- ఎమ్మెల్యేను గజమాలతో సత్కరించిన కాంగ్రెస్ శ్రేణులు..
- డా. బిఆర్ అంబేద్కర్ కు పూలమాలవేసి పట్టణ కూడలి నుంచి బయలుదేరిన కాంగ్రెస్ దండు

షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ కొత్తూరు ప్రతినిధి అక్టోబర్ 04: రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ కు జై అంటూనినాదాలు మిన్నంటిన వేళ. బీసీల హక్కుల సాధనే ఏకైక లక్ష్యంగా అసెంబ్లీ నలుమూలల నుంచి బీసీలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చిన వేళ శంకరన్న దండు శంషాబాద్ కు బైలెల్లింది.. నేతలు, కార్యకర్తలు ఉత్సాహంగా, ఉల్లాసంగా ఊరేగింపులో పాలుపంచుకున్న వేళ ఆ అరుపులతో షాద్ నగర్ దద్దరిల్లింది. శంషాబాద్ పరిధిలోని గొల్లపల్లిలో జరగనున్న ఓబీసీ మహా బహిరంగ సభకు సంబంధించి వీర్లపల్లి శంకర్ కాంగ్రెస్ బృందాలతో బయలుదేరారు. ఓబీసీ చైర్మన్ గా ఆయన ఆధ్వర్యంలోనే ఈ కార్యక్రమం కొనసాగుతుండడంతో ఆయన శంషాబాద్ లో ఏర్పాట్లు చూసుకొని తిరిగి ఇక్కడికి వచ్చి చౌడమ్మ గుట్టలో ఆంజనేయ స్వామికి పూజలు చేసి అక్కడి నుంచి వెయ్యికి పైగా వాహనాలు పట్టణానికి చేరుకొని అటు నుంచి నేరుగా పట్టణ కూడలికి వచ్చారు. భారీ ఎత్తున వాహనాల మధ్య మూడు రంగుల జెండా పట్టి సింహం వలె కదిలినాడు రేవంత్ రెడ్డి పాట పెట్టి ఆయన కదలి రావడం నేతల్లో ఎనలేని ఉత్సాహాన్ని నింపింది. కూడలిపైహంగామా. మరోవైపు షాద్ నగర్ పట్టణ కూడలిపై నేతలు, కార్యకర్తలు చేసిన హంగామా అంతా ఇంతా కాదు. పట్టణ కూడలిపై బాణసంచా పేలుస్తూ కొద్దిసేపు కార్యకర్తలు నినాదాలతో హోరెత్తించారు. అనంతరం ఎమ్మెల్యే పట్టణ కూడలిపై ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అక్కడ నుంచి బయలుదేరారు. ఈ సందర్భంగా పట్టణ కూడలి మీద ఎమ్మెల్యేను నేతలు, కార్యకర్తలు గజమాలవేసి సత్కరించారు. ఈ సందర్భంగా నృత్యం చేస్తూ ఎమ్మెల్యే నేతలను, కార్యకర్తలను ఉత్సాహపరచడం విశేషం. హక్కుల సాధన లక్ష్యంగా ముందడుగు, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఓబీసీల హక్కుల సాధనే లక్ష్యంగా ముందడుగు వేస్తానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజికంగా, రాజకీయంగా వారి ఎదుగుదలకు దోహదం చేసేది కులగణన మాత్రమేనని, బీసీ కుల గణన చేపట్టేదాకా కేంద్ర ప్రభుత్వాన్ని వదలబోమని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎంతో ఉత్సాహంగా కార్యక్రమానికి వేలాదిగా తరలివచ్చిన నేతలు, కార్యకర్తలు, ఓబీసీలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నేతలు మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, రఘునాయక్, బాలరాజు గౌడ్, చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందేమోహన్, కేకే కృష్ణ, చల్లా శ్రీకాంత్ రెడ్డి చెంది తిరుపతిరెడ్డి, కృష్ణారెడ్డి, జాంగారి రవి, జమ్రుద్ ఖాన్, ఇబ్రహీం, గుట్ట రాజు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## భారతీయ జనతా పార్టీ యువ మోర్చా జిల్లా కార్యదర్శిగా దుగ్గి దేవర మణికంఠ



మధిర అక్టోబర్ 04 (సికె న్యూస్)ప్రతినిధి. మధిర మున్సిపాలిటీ మడుపల్లి గ్రామానికి చెందిన యువకుడు మధిర మున్సిపాలిటీలో కౌన్సిలర్ గా పోటీ చేసి చిన్న దుగ్గి వయసులోనే ప్రజా సమస్యల మీద పోరాటం చేసే ధైర్యశాలి నిరంతరం ప్రజల కష్టసుఖాలలో నేనున్నానని భరోసాని కల్పించే బలమైన భారతీయ జనతా పార్టీ యువ కెరటం దుగ్గి దేవర మణికంఠ వీరికి జిల్లా కార్యదర్శిగా నియమించడం పట్ల భారతీయ జనతా పార్టీ రూరల్ మండల అధ్యక్షుడు గడ్డం శ్రీహరి చౌదరి మధిర అధ్యక్షులు శివరాజ్ సుమంత్ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు మధిర నియోజకవర్గం నాయకులందరూ కూడా శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది.

## పిఆర్ టియు జిల్లా కమిటీలో మధిర ఉపాధ్యాయులకి కీలక పదవులు

- జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆర్ రంగారావు
- జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా ఆర్ బ్రహ్మారెడ్డి



మధిర అక్టోబర్ 4 (సికె న్యూస్) ప్రతినిధి. మధిర పిఆర్ టియు జిల్లా కమిటీలో మధిరకు చెందిన ఉపాధ్యాయులకు కీలక పదవులు లభించాయి. ఆదివారం ఖమ్మంలో పిఆర్ టియు జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీలో మధిర మండలం గ్రానూ నిదానపురం హైస్కూల్లో పనిచేస్తున్న ఆర్ రంగారావు జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఖూూ ఖమ్మంపాడు పనిచేస్తున్న ఆర్ బ్రహ్మారెడ్డి అసోసియేట్ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. వీరిద్దరూ రెండేళ్ల పాటు ఈ పదవుల్లో కొనసాగుతారు. మధిర మండల ఉపాధ్యాయలు ఆర్ రంగారావు ఆర్ బ్రహ్మారెడ్డిలకు పిఆర్టియు జిల్లా కమిటీలో సముచిత స్థానం ఇవ్వటం పట్లశాఖ మధిర మండలశాఖ మధిర ప్రాంతానికి చెందిన ఉపాధ్యాయులు ప్రముఖులు అభినందనలు తెలిపారు.

# ఎర్రుపాలెం మండలంలో రూ.12.89 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన భట్టి విక్రమార్క



## గ్రామీణ రహదారులు, ఎస్సీ కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం

మధిర అక్టోబర్ 04(సికె న్యూస్)ప్రతినిధి.ఎర్రుపాలెంఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని ఎర్రుపాలెం మండలంలో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. మొత్తం రూ.12.89 కోట్ల అంచనా వ్యయంతో ఈ పనులను చేపట్టనున్నారు.

**పనుల వివరాలు:**

- ఎర్రుపాలెం: ఎర్రుపాలెం నుంచి జమలాపురం వరకు బీటీ రహదారి నిర్మాణం --- రూ.5.35 కోట్లు.
- ఎర్రుపాలెం: ఎస్సీ కాలనీలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం --- రూ.55 లక్షలు.
- రామాపురం: రామాపురం నుంచి కొత్తపాలెం వరకు బీటీ రహదారి నిర్మాణం --- రూ.6.15 కోట్లు.
- రామాపురం: ఎస్సీ కాలనీలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం --- రూ.13 లక్షలు.
- రెమిడిచర్ల: ఎస్సీ కాలనీలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం --- రూ.71 లక్షలు.

ఈ అభివృద్ధి పనులతో గ్రామీణ ప్రాంతాల్లో రహదారి సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు, ఎస్సీ కాలనీల్లో అంతర్గత రహదారుల నిర్మాణానికి ఊతం లభించనుంది. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే లక్ష్యంతో ఈ పనులను చేపడుతున్నారు.
అనంతరం ఎర్రుపాలెం మండలంలోని జమలాపురంలో వాసిరెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే మండల పార్టీ సమావేశానికి హాజరుకానున్నారు.

## బాధలో ఉన్న కుటుంబాన్ని పరామర్శించిన లింగాల కమల్ రాజు



మధిర అక్టోబర్ 4(సికె న్యూస్)ప్రతినిధి.మధిర మండలం, ఇల్లూరు గ్రామంలో అకాల మరణం చెందిన వరదబోయిన శ్రీనివాసరావు కుటుంబాన్ని లింగాల కమల్ రాజు పరామర్శించారు. కుటుంబంలో అకస్మాత్తుగా జరిగిన మరణంతో విషాదంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి ధైర్యం చెప్పారు. ఈ కష్ట సమయంలో కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పిస్తూ మనోధైర్యాన్ని నింపారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు ,బొగ్గుల భాస్కర్ రెడ్డి , ఉమామహేశ్వర్ రెడ్డి , వంకాయలపాటి నాగేశ్వరరావు , మెట్టల ప్రసాద్ తదితరులు పాల్గొన్న వారు

## ఢిల్లీ కోటాలో సేవారత్నం అవార్డు అందుకున్న బిఆర్ఎస్ యువ నాయకుడు పిల్లుట్ల రఘుకు ఘన సన్మానం

- మాజీ మండల పార్టీ అధ్యక్షులు గుగులోతు కృష్ణ నాయక్ సింగిల్ విండో మాజీ చైర్మన్ వీరం రెడ్డి శంబిరెడ్డి గుత్తికొండ వెంకటరమణారెడ్డి



గరేడేపల్లి సికె న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు
హుజూర్నగర్ నియోజకవర్గ కేంద్రంలో గత ఆరు సంవత్సరాల నుండి అనేక రకాలుగా సేవా కార్యక్రమాలు చేస్తున్న ఓజో ఫౌండేషన్ అధినేత బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు పిల్లుట్ల రఘుకు ఢిల్లీ కోటాలో ఘనంగా డాక్టర్ సేవారత్నం అవార్డు అందుకున్నారు ఈరోజు గరిడేపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నడుమ ఘనంగా సన్మానం చేశారు ఇలాంటి కార్యక్రమం లు రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేసి ఇంకా మరెన్నో సేవా కార్యక్రమాలతో మీకు అండగా ఉంటానని వారు అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గుగులోతు కృష్ణ నాయక్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వీరం రెడ్డి శంబిరెడ్డి గుత్తికొండ వెంకటరమణారెడ్డి మన్నెం వేణు యాదవ్ సర్పంచులు మాలోతు సుధాకర్ వాంకుడోత్ రవి నాయక్ మచ్చ ముత్తమ్మ మురళి మాజీ సర్పంచులు నల్లపాటి వీరమ్మ భాస్కర్ కోట వీరస్వామి గ్రామ శాఖ అధ్యక్షులు ముంగి అచ్చయ్య నరేందర్ నాయక్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు సందీప్ నాయక్ యూత్ అధ్యక్షులు మండవ నాగేశ్వరరావు దొంతగాని రాంబాబు భోగాల నిరంజన్ రెడ్డి దాసరి వీరస్వామి బచ్చలకూరి కోటయ్య రవీందర్ నాయక్ నరసింహ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## దైవభక్తి.. సేవా స్ఫూర్తితో తిరుమలాపురం ఆర్‌సీఎం చర్చి వార్షికోత్సవం



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని మండల పరిధిలోని తిరుమలాపురం గ్రామంలో వెలసిన ఆర్‌సీఎం చర్చి (శ్రీ పునీత అసిస్సిపుర ఫ్రాన్సిస్ దేవాలయం) 39వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం అత్యంత భక్తిశ్రద్ధలు, ఆధ్యాత్మిక ఉత్సాహం నడుమ ఘనంగా నిర్వహించారు. 1987లో ఫాదర్ శ్రీ జ్యోతి రెడ్డి ఆధ్వర్యంలో రూపుదిద్దుకున్న ఈ ఆలయం, 39 వసంతాలు పూర్తి చేసుకుని 40వ ఏటలోకి అడుగుపెట్టిన సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

భక్తిశ్రద్ధలతో దివ్యబలిపూజలు:
నాగులవంచ విచారణ గురువులు ఫాదర్ రాఫెల్ పర్యవేక్షణలో ప్రత్యేక ప్రార్థనలు, దివ్యబలిపూజలు వైభవంగా జరిగాయి. ఖమ్మం కరుణగిరి చర్చి ప్రధాన కోశాధికారి ఫాదర్ సూర్య పల్లి ఐజాక్, ఫాదర్ గాబ్రియల్, ఫాదర్ రాఫెల్‌లు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ దీపాలు, రంగురంగుల పూలతో ఆలయాన్ని సుందరంగా అలంకరించారు.

పునీత ఫ్రాన్సిస్ సేవలు ఆదర్శనీయం:లిలి
ఈ సందర్భంగా ఫాదర్ సూర్య పల్లి ఐజాక్ మాట్లాడుతూ.. పునీత ఫ్రాన్సిస్ ఆధ్యాత్మిక జీవితం, ఆయన అందించిన మానవసేవ నేటి సమాజానికి గొప్ప ఆదర్శమన్నారు. సంపదను త్యజించి పేదలు, నిరాశ్రయులు, కుష్టు రోగులకు పునీత ఫ్రాన్సిస్ చేసిన సేవలను స్మరించుకున్నారు. ఆయన స్థాపించిన ఫ్రాన్సిస్కాన్ సభ నేటికీ ప్రపంచవ్యాప్తంగా నిరుపేదలకు సేవలు అందిస్తోందని తెలిపారు.

గురువులకు ఘన సత్కారం -- విరాళాల అందజేత:
ఈ వేడుకల్లో స్థానిక సర్పంచ్ చాపలమడుగు వీరబాబు -- లక్ష్మి దంపతులు ఫాదర్ గాబ్రియల్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి, తమ కుటుంబం తరపున నగదు విరాళాన్ని అందజేశారు. అనంతరం చర్చి సంఘ పెద్దలు, యూత్ సభ్యులు, మహిళలు ఫాదర్‌లకు పూలదండలు వేసి శాలువాలతో సత్కరించారు.

అన్నదాన కార్యక్రమం:లి
వేడుకలకు విచ్చేసిన భక్తుల కోసం నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మత్కేపల్లి నామవరం గ్రామంలోని శ్రీ శ్రీనివాస రైస్ మిల్ నిర్వాహకులు రఫీ -- ఉమారాణి దంపతుల కుమారుడు సాయినాథ్ దేవుని సేవార్థం 50 కేజీల బియ్యాన్ని విరాళంగా అందజేశారు. విరాళం అందించిన దాతలకు చర్చి నిర్వాహకులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.
వేడుకల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరిపై దేవుని దయాకటాక్షాలు ఉండాలని సర్పంచ్ వీరబాబు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చర్చి సంఘస్తులు, పంతులు గార్లు, యువతీ యువకులు, పరిసర గ్రామాల భక్తులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో వార్షికోత్సవ వేడుకలు ప్రశాంత వాతావరణంలో ముగిశాయి.

## కోడిచెర్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన ఉపాధ్యక్షుడిగా రాహుల్ గౌడ్ ఎన్నిక



- కాంగ్రెస్ పార్టీలో పనిచేసే వారికి మంచి గుర్తింపు ఉంటుందని మండల్ అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి అన్నారు
- ప్రతి కార్యకర్త సైనికులా పని చేయాలి
- పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశం చేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి

షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సీ కే న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 04: రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొడిచర్ల గ్రామంలో నూతనంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉప అధ్యక్షునిగా రాహుల్ గౌడ్ కాంగ్రెస్ పార్టీని కంచుకోటగా మార్చేందుకు ప్రతి కార్యకర్తలను ఒక సైనికునిగా పనిచేయాలని కొత్తూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ అంబటి ప్రభాకర్ పిలుపునిచ్చారు. కొత్తూరు మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కొడిచెర్ల గ్రామ నూతన ఉపాధ్యక్షుడిగా రాహుల్ గౌడ్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పార్టీలో పని చేసిన వారికి గుర్తింపు ఉంటుందని,కాంగ్రెస్ ప్రజా పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు పరుస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రతి గడపకు చేరవేయాలని వారు కోరారు. నిత్య కృషీవలుడు,అభివృద్ధి సంక్షేమాన్ని రెండు కళ్ళుగా భావించి షాద్నగర్ నియోజకవర్గాన్ని ప్రగతి వైపు నడిపిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చూపిన మార్గంలో నడుద్దాం అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కోడిచెర్ల వార్డ్ సభ్యులు నవీన్,రాఘవేందర్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు చందు,కాంగ్రెస్ సినీయర్ నాయకులు బొంతల మోహన్ రెడ్డి,కిట్టు రెడ్డి,పవన్ చారి,శ్రీకాంత్ యాదవ్,మల్లారెడ్డి, భాస్కర్ రెడ్డి,రఘు,తీగాపూర్ ఉపసర్పంచ్ రాజు, ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలకు బిఆర్ఎస్ యువ నాయకుడు ఆత్మీయ పరామర్శ



నియోజకవర్గం యువ నాయకుడు డా :పిల్లుట్ల రఘు

గరిడేపల్లి సికె న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు
హుజూర్ నగర్ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు పిల్లుట్ల రఘు గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దొంతిరెడ్డి సత్యనారాయణరెడ్డి తండ్రి దొంతిరెడ్డి వీరారెడ్డి దివంగత చిత్రాన్ని సందర్శించి నివాళులర్పించారు అదేవిధంగా పాత అప్పన్నపేట గ్రామ బి ఆర్ఎస్ నాయకులు ఎల్లుట్ల రమేష్ వెంకటేశ్వర్ల గార్ల మాతృమూర్తి ఎల్లుట్ల లక్ష్మమ్మ ఇటీవల మరణించిన సంగతి విధితమే వారి స్వగృహానికి వెళ్లి ఆమె చిత్రపటానికి నివాళు లర్పించి ఆ కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు అదేవిధంగా మర్రికుంట గ్రామ బిఆర్ఎస్ నాయకులు బాల్తు వెంకటేశ్వర్లు మాతృమూర్తి ఆమె ప్రార్థివ దేహం పై పూలమాలవేసి నివాళులర్పించారు
అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ, వారి కుటుంబానికి తమ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కృష్ణా నాయక్ సింగిల్ విండో మాజీ చైర్మన్ వీరం రెడ్డి శంబిరెడ్డి తాలూకా మాజీ యూత్ అధ్యక్షులు నగేష్ రాథోడ్ఎస్టీ సెల్ అధ్యక్షులు సందీప్ నాయక్ మన్నెం వేణు యాదవ్ నాయకులు, స్థానిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారుపాళ?న్నారు.

## లింగట్లలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి స్థానిక సర్పంచ్ మల్లేష్ పటేల్ గారితో కలిసి భూమిపూజ చేసిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్

- లింగట్ల గ్రామానికి చెందిన సాబ్లే దూరి భాయి కి ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరైన రూ.27,500/- చెక్కును అందించిన ఆడే గజేందర్

సికె.న్యూస్. నేరడిగొండ:నేరడిగొండ మండలం లింగట్ల గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి స్థానిక సర్పంచ్ మల్లేష్ పటేల్‌తో కలిసి భూమిపూజ బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ చేశారు ఈ సందర్భంగా ఆడే గజేందర్ గారు మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు అవసరమైన మౌలిక వసతులను కల్పిస్తున్నామని అన్నారు. నూతన పంచాయతీ భవనం నిర్మాణం పూర్తయిన తర్వాత గ్రామ ప్రజలకు పరిపాలనా సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని తెలిపారు
లింగట్ల గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా లబ్ధిదారులు సాబ్లె దూరి భాయి కి రూ.27,500/- మంజూరైన చెక్కును వారి ఇంటికెళ్ళి అందించారు ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తిత్రే నారాయణ్ సింగ్,మాజీ ఎంపీపీ సాబ్లే ప్రేమ్ సింగ్, బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాబ్లే కైలాష్,ఆత్మ డైరెక్టర్లు అందు సింగ్,కుంట శంకర్ నాయకులు బుక రాములు, యండి సద్దాం, మురళి గౌడ్, పోతారెడ్డి, మౌలాన,ఇందల్ సింగ్, నూర్ సింగ్, ఈశ్వర్, సాయి. తదితరులు ఉన్నారు

## కంచనపల్లిలో గ్రామ అభివృద్ధి కమిటీ ఏకగ్రీవ ఎన్నిక.

అధ్యక్షులుగా జక్క సుధాకర్ రెడ్డి.

రూ.9.55 లక్షలకు పైగా విరాళాల ప్రకటన.. గ్రామాభివృద్ధికి కమిటీ సభ్యుల సంకల్పం



సి.కె. న్యూస్ -- వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు । అక్టోబర్ 4:యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కంచనపల్లి గ్రామంలో గ్రామ ప్రజలు, యువకుల ఆధ్వర్యంలో నూతన గ్రామ అభివృద్ధి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామాభివృద్ధి కోసం సమష్టిగా కృషి చేయాలనే లక్ష్యంతో కమిటీని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.కమిటీ గౌరవ అధ్యక్షులుగా సర్పంచ్ రేసు బుచ్చిరెడ్డి, కొమిరెల్లి బాలకృష్ణారెడ్డిని, అధ్యక్షులుగా జక్క సుధాకర్‌రెడ్డిని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా పెద్దిటి మధుసూదన్‌రెడ్డి, పల్లపు నాగరాజు, ఎంపాల జాన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జక్క జంగారెడ్డి, సహాయ కార్యదర్శిగా వడ్లకొండ నర్సింహ, కోశాధికారిగా గంగారం రమేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు జక్క సుధాకర్‌రెడ్డి గ్రామాభివృద్ధి కార్యక్రమాల కోసం స్వచ్ఛందంగా రూ.5 లక్షల విరాళాన్ని ప్రకటించారు. అలాగే బాలకృష్ణారెడ్డి రూ.1,00,116, గంగారం రమేష్ రూ.1,00,116, జక్క జంగారెడ్డి రూ.51,116, పల్లపు నాగరాజు రూ.51,116, పెద్దిటి మధుసూదన్‌రెడ్డి రూ.51,117 చొప్పున విరాళాలను ప్రకటించారు.గ్రామ అభివృద్ధికి అవసరమైన కార్యక్రమాలను గుర్తించి, ప్రజల భాగస్వామ్యంతో ముందుకు తీసుకెళ్లేందుకు కమిటీ కృషి చేస్తుందని సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జక్క శంకర్‌రెడ్డి, దేగల పాండరి, మోర వెంకట్‌రెడ్డి, చెన్న కృష్ణారెడ్డి, జక్క నర్సింహారెడ్డి, మహేందర్‌రెడ్డి, పైళ్ల వెంకట్‌రెడ్డి, పరశురాం, రాజిరెడ్డి, వెంకటేశం, నరేష్, యాదయ్య, సత్తయ్య, లిగస్వామి, మల్లేశం, రాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

## జాలూకాల్వ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గం ఎన్నిక



సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 4 :యాదాద్రి భువనగిరి జిల్లా జాలూకాల్వ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ శాఖ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గ్రామ శాఖ అధ్యక్షుడిగా కళ్లెం రాములు ఎన్నికయ్యారు.
ఉపాధ్యక్షులుగా ఆలకుంట్ల నరసింహ, ఆలకుంట్ల సమ్మయ్యలను ఎంపిక చేశారు.
నూతన కార్యవర్గం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు.
ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

## రైతుల సమస్యపై స్పందించిన రాములు గౌడ్.



సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 4.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం మొగిలిపాక గ్రామంలో రైతుల సమస్యలపై నాయకుడు పులిపలుపుల రాములు గౌడ్ వెంటనే స్పందించారు.
గ్రామసభలో మోటార్ల సమస్య గురించి తెలుసుకున్న ఆయన వెల్వర్తి చెరువు కట్ట వద్దకు వెళ్లి నీరు అందక ఇబ్బందులు పడుతున్న రైతుల పరిస్థితిని పరిశీలించారు.
రైతులు నష్టపోకుండా మోటార్లను వెంటనే మరమ్మతులు చేయించాలని మెకానిక్‌ను పిలిపించి, అవసరమైన ఖర్చును తానే భరిస్తానని హామీ ఇచ్చారు.
రైతుల కష్టకాలంలో అండగా నిలిచిన రాములు గౌడ్‌కు మొగిలిపాక గ్రామ ప్రజలు, రైతులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి మామిడి సత్తిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు పబ్బు ఎల్లయ్య గౌడ్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## శెట్టిపల్లి అప్పారావు కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే రాందాస్ నాయక్



**సీకే న్యూస్ ఖమ్మం ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు అక్టోబర్ 04 2026:** మండల పరిధిలోని గార్లఒడ్డుకు చెందిన శెట్టిపల్లి వెంకటేశ్వరరావు సోదరుడు శెట్టిపల్లి అప్పారావు అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, వైరా ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్ ఆదివారం గార్లఒడ్డుకు చేరుకుని శెట్టిపల్లి అప్పారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి పరిస్థితిని తెలుసుకుని, ఈ విషాద సమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు.

అప్పారావు మృతి పట్ల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. అప్పారావు మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, గ్రామస్థులు విషాదంలో ఉన్నారు. విషయం తెలుసుకున్న పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్థులు కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్థులు, బంధువులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ టాలెంట్ టెస్ట్ విశేష స్పందన-ఘాXూఖీ జిల్లాలి అధ్యక్షులు షేక్ మున్సిఫ్

**పరీక్షకు హాజరైన 700 పై విద్యార్థులు**



**సికె.న్యూస్.బోథ్:**బోథ్: ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ టాలెంట్ టెస్ట్--2026ను ఈరోజు బోథ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించారు. ఈ ప్రతిభా పరీక్షకు 3వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులు పాల్గొన్నారు.

బోథ్ నియోజకవర్గంలోని పలు మండలాల నుంచి సుమారు 700 మందికీ పై విద్యార్థులు ఈ పరీక్షలో ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థుల్లో ప్రతిభ, సృజనాత్మకత, జ్ఞానం, పోటీ తత్వం మరియు దేశభక్తిని పెంపొందించడమే లక్ష్యంగా ఈ టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించినట్లు ఏఐఎస్ఎఫ్ నాయకులు తెలిపారు.

విద్యార్థులు పరీక్షకు ఎంతో ఆసక్తిగా హాజరై తమ ప్రతిభను ప్రదర్శించారు. భవిష్యత్తులో కూడా విద్యార్థుల ప్రతిభను వెలికితీసే విధంగా మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని ఏఐఎస్ఎఫ్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మున్సిఫ్,జిల్లా సహాయ కార్యదర్శి సంతోష్, ఘాXూఖీ మాజీ నాయకులు గోవర్ధన్,ముక్రమ్,శ్రీకాంత్, వెంకటరమణ,సాగర్ షాహిభాజ్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బోథ్ పట్టణంలో రూ.26 లక్షల అభివృద్ధి పనులకు భూమిపూజ

- సీసీ రోడ్లు, డ్రైనేజీ, పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణ పనులకు శ్రీకారం



**సికె.న్యూస్.బోథ్:**బోథ్ పట్టణంలోని సాయినగర్ కాలనీలో సీసీ రోడ్డు, సైడ్ డ్రైనేజీతో పాటు బాలికల పాఠశాల, బాలుర పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణ పనులకు బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ గారు, స్థానిక సర్పంచ్ కుర్మే అన్నపూర్ణ--మహేందర్ గారితో కలిసి భూమిపూజ నిర్వహించారు.

సాయినగర్ కాలనీలో సీసీ రోడ్డు, సైడ్ డ్రైనేజీ పనులతో పాటు పాఠశాలల్లో రూ.16 లక్షల వ్యయంతో మరుగుదొడ్ల నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. మొత్తం రూ.26 లక్షలతో చేపట్టనున్న ఈ అభివృద్ధి పనులతో కాలనీ ప్రజలకు రాకపోకలు, పారిశుద్ధ్య నిర్వహణకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి.

ఈ సందర్భంగా ఆడే గజేందర్ గారు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణం పూర్తయితే స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.ప్రజల అవసరాలను గుర్తించి వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని, బోథ్ నియోజకవర్గ అభివృద్ధికి అందరి సహకారంతో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బోథ్ మండల అధ్యక్షులు మేరుగు భోజన్న, ఆత్మ చైర్మన్ గోర్ల రాజు యాదవ్, టీపీసీసీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కుర్మే మహేందర్, పీఏసీ మెంబర్ చట్ల ఉమేష్, బోథ్ మండల అధికార ప్రతినిధి అచ్యుత్ రెడ్డి, బోథ్ మండల ప్రధాన కార్యదర్శి ఆబూద్, ఉపసర్పంచ్ పూర్ణ విజయరాజా రెడ్డి, మాజీ బ్లాక్ అధ్యక్షులు మేరుగు నరసింహ దాస్, కాంగ్రెస్ నాయకులు సాయన్న,రహీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.లాగే సాయినగర్ కాలనీ వాసులు గంగమల్లు, లింగన్న, రాజు,బుచ్చన్న,రాము తో పాటు పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు

## మంత్రి ఉత్తమ్ ఇలాకాలో కరెంటు కష్టాలువిద్యుత్ కోతలతో ఎండిపోతున్న పంటలు

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు**



**గరిడేపల్లి సికె న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు**

రైతులకు 24 గంటల కరెంట్ కాదు,10గంటల కరెంట్ కూడా ఇవ్వటం లేదు.

ప్రస్తుతం ఇస్తున్న కరెంట్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుంతో తెలియని పరిస్థితిలో రైతులు

కోతలు లేని కరెంట్ ఇచ్చి పొట్ట దశలో వున్న వరి పైరును కాపాడండి రైతులకు వ్యవసాయానికి ఇస్తున్న విద్యుత్ విషయం లో రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానం సరైనది కాదు.

ప్రాజెక్టులలో నీళ్లు లేక కరెంటు ఉత్పత్తి గాక విద్యుత్ ఇవ్వలేకపోతున్నామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పటం సిగ్గుచేటు

సాగర్ ఆయకట్టు పరిధిలో ఎండిపోతున్న పంట పొలాల గురించి పట్టించుకునే నాదుడే లేకుండా అయిందు.

కరెంట్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని అయోమయ పరిస్థితి

సాగర్ ఆయకట్టు పరిధిలో పంటలను కాపాడటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయింది వ్యవసాయానికి ప్రభుత్వం ఇస్తున్న కరెంట్ తీరును చుస్తే రైతులకు కంట కన్నీరు తెప్పిస్తోందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు అన్నారు.

ఆయన ఈరోజు గరిడేపల్లి మండల కేంద్రం లో సిపిఐ మండల సమితి సమావేశంలో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ నాణ్యమైనది ఇస్తామని,గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం కంటే కూడా రైతులకు ఇబ్బంది లేకుండా కరెంటు ఇస్తామని చెప్పి, ప్రజలను నమ్మించి ఓట్లు వేయించుకొని,ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం, రైతులను పట్టించుకోవడం లేదని ప్రస్తుతం కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి ఉన్నదని రోజుకు కనీసం 8, 9 గంటల కరెంటు కూడా ఇవ్వటం లేదని

ఆ ఇచ్చే కరెంటు కూడా ఎన్నిసార్లు వస్తుందో ఎన్నిసార్లు పోతుందో తెలియటం లేదని పట్టిన మడే పట్టి కిందికి నీళ్లు దిగటం లేదని రోజుకు 24 గంటలు కాదు కనీసం కరెంటు 16 గంటలైనా కరెంట్ ఇస్తే తప్ప వేసిన పంటలు దక్కవని, కరెంట్ ఇవ్వకుంటే రైతులు నట్టేట మునగక తప్పదని ఆయన అన్నారు.ప్రాజెక్టులలో నీళ్లు లేక కరెంట్ ఉత్పత్తి కావటం లేదని చెప్పటం సిగ్గు చేటని, గత ప్రభుత్వాల మాదిరిగా ఇతర రాష్టాలలో కొని అయినా రైతులు వేసుకున్న పంటలు కాపాడాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.పొలాలు పొట్ట దశలో ఉన్నందున రోజుకు కనీసం విద్యుత్తు 16 గంటలైనా ఇచ్చి రైతులు వేసుకున్న పంటలను కాపాడాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య,ఏఐటియుసి జిల్లా కార్యదర్శి త్రిపురం సుధాకర్ రెడ్డి,సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు యడ్ల అంజిరెడ్డి చెవ్వ వెంకన్న, వెంకటరెడ్డి పోకల ఆంజనేయులు, తిరగమళ్ళ కిరణ్, కట్టా అశోక్,పంగ గోవిందు,ప్రధాని సైదులు తదితరులు పాల్గొన్నారు

## ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళ మృతి



**లక్ష్మీపల్లి స్టేజీ వద్ద ఘటన.. డ్రైవర్ నిర్లక్ష్యమే కారణమని ఆరోపణలు**

**సీకే న్యూస్ కొల్లాపూర్ ప్రతినిధి** చిన్నంబావి మండల పరిధిలోని లక్ష్మీపల్లి స్టేజీ వద్ద ఆర్టీసీ బస్సు ఢీకొని సుజాతమ్మ (55) మృతి చెందారు. ఈ ఘటన ఆదివారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. పెబ్బేరు నుంచి కొల్లాపూర్ వెళ్తున్న కొల్లాపూర్ ఆర్టీసీ డిపోకు చెందిన బస్సు (టీజీ 31 జెడ్ 0021) లక్ష్మీపల్లి స్టేజీ వద్ద ఆగకుండా ముందుకు వెళ్తుండగా బస్సు ఎక్కేందుకు ప్రయత్నించిన మహిళా ప్రయాణికులు ప్రమాదానికి గురయ్యారు. ఈ ఘటనలో సుజాతమ్మ బస్సు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరు మహిళలు తృటిలో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. ప్రత్యక్ష సాక్షులు, ప్రమాదం నుంచి బయటపడిన మహిళా ప్రయాణికుల కథనం మేరకు.. లక్ష్మీపల్లి స్టేజీ వద్ద బస్సు ఎక్కేందుకు మహిళలు ప్రయత్నిస్తుండగా డ్రైవర్ బస్సును ఆపకుండా వేగంగా ముందుకు తీసుకెళ్లారు. ఈ క్రమంలో రోడ్డు దాటుతున్న సుజాతమ్మను బస్సు ఢీకొట్టినట్లు తెలిపారు. డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని బంధువులు ఆరోపించారు. ప్రమాదానికి గల పూర్తి కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

**మృతదేహం వద్ద బంధువుల ఆందోళన**

ప్రమాద విషయం తెలియగానే చిన్నంబావి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. సుజాతమ్మ మృతదేహాన్ని తరలించే విషయంలో బంధువులు, కుటుంబ సభ్యులు కొద్దిసేపు రోడ్డుపై ధర్నాకు దిగారు. కుటుంబానికి ప్రభుత్వం నుంచి అన్ని విధాలా ఆదుకోవాలని, తగిన నష్టపరిహారం అందించాలని నినాదాలు చేశారు. దీంతో అక్కడ కొంతసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.

**డిపో అధికారుల హామీ**

విషయం తెలుసుకున్న కొల్లాపూర్ ఆర్టీసీ డిపో ఇన్‌చార్జి రత్నమ్మ సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాద వివరాలను తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ప్రభుత్వం నుంచి అందాల్సిన ప్రయోజనాలు, పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

అలాగే వనపర్తి ఆర్టీసీ డిపో మేనేజర్ దేవేందర్‌గౌడ్ కూడా ఘటనపై స్పందించి బాధిత కుటుంబానికి అండగా ఉంటామని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అందాల్సిన ప్రయోజనాలు అందేలా చూస్తామని హామీ ఇచ్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

**కుటుంబానికి పరిహారం.. ఉద్యోగం ఇవ్వాలి**

సుజాతమ్మ కుటుంబానికి ప్రభుత్వం తగిన నష్టపరిహారం చెల్లించాలని, కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఆర్టీసీలో ఉద్యోగం కల్పించాలని బంధువులు, గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఇదే కుటుంబానికి చెందిన భాస్కర్‌గౌడ్, ఆయనతో పాటు ప్రయాణిస్తున్న గురువయ్య సుమారు ఆరేళ్ల క్రితం ఆర్టీసీ బస్సు ప్రమాదంలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అప్పటి నుంచి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఇప్పటికీ ప్రభుత్వ పరిహారం అందలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తాజాగా సుజాతమ్మ కూడా ఆర్టీసీ బస్సు ప్రమాదంలో మృతి చెందడంతో కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది.

**నాయకుల పరామర్శ**

ప్రమాద స్థలాన్ని మాజీ జడ్పీటీసి కేసిరెడ్డి వెంకటరమణమ్మ చిన్నారెడ్డి, మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ మధుసూదన్ రెడ్డి, ఉల్పాల మహేశ్వర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ బిసన్న, లక్ష్మీపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పరిశీలించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రభుత్వం నుంచి తగిన ఆర్థిక సాయం అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ ఘటనపై స్థానిక ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మాజీ మంత్రి నీళ్ల నిరంజన్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి



**బాసు హనుమంతు నాయుడు**

**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :**ఈరోజు వనపర్తి జిల్లా కేంద్రంలోని వారి స్వగృహం నందు మాజీ వ్యవసాయ శాఖ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జన్మదిన సందర్భంగా, వారికి పూల బొక్కే ఇచ్చి,శాలువతో ఘనంగా సత్కరించి, హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.... అనంతరం,వారి జన్మదినం సందర్భంగా పార్టీ శ్రేణులు ఏర్పాటుచేసిన రక్తదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.... ఈ సందర్భంగా,బాసు హనుమంతు నాయుడు ని వనపర్తి బిఆర్ఎస్ శ్రేణులు శాలువాతో సత్కరించారు... ఈ కార్యక్రమంలో సర్పంచు సత్యాన్న,పటేల్ జనార్దన్ రెడ్డి,వెంకటేష్ నాయుడు, కురవ పల్లయ్య,శేఖర్ నాయుడు,రాముడు, ముజీబ్,రాము,మాలిక్,తిమ్మప్ప, రాము, సురేష్,మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలి: ఎస్ఐ రాజ్‌కుమార్



**అక్టోబర్ 4 సికె న్యూస్ మహబూబాబాద్ జిల్లా (ప్రతినిధి:దుర్గం మురళి :**యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసేందుకే గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు నిరంతరం ప్రోత్సాహం అందిస్తున్నామని స్థానిక ఎస్ఐ రాజ్‌కుమార్ తెలిపారు. కొత్తగూడ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన యూత్ సభ్యులకు ఆదివారం ఆయన సొంత ఖర్చులతో వాలీబాల్ కిట్‌ను అందజేశారుఈ సందర్భంగా ఎస్ఐ రాజ్‌కుమార్ మాట్లాడుతూ... యవత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రీడల్లో చురుగ్గా పాల్గొనాలని సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వానికే కాకుండా మానసిక ఉల్లాసానికి ఎంతో తోడ్పడతాయన్నారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులు సమయాన్ని వృథా చేయకుండా క్రమశిక్షణతో సాధన చేసి, మండల, జిల్లా స్థాయిల్లో రాణించి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

?క్రీడా సామగ్రిని అందజేసిన ఎస్ఐ రాజ్‌కుమార్‌కు రాంపూర్ గ్రామ యువకులు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## శంషాబాద్ గొల్లపల్లిలో ఓబీసీ సింహగర్జనలో,షాద్ నగర్ కాంగ్రెస్ నేతలు



**షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 04 :**దేశంలో సామాజిక సమతుల్యతను, బహుజనుల హక్కులను కాపాడటమే లక్ష్యంగా అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ గారు ఇచ్చిన పిలుపు మేరకు, రంగారెడ్డి జిల్లా, శంషాబాద్ మండలం గొల్లపల్లిలో ప్రతిష్టాత్మకంగా ఓబీసీ సింహగర్జన షాద్ నగర్ ఎమ్మెల్యే పీసీసీ ఓబీసీ ఛైర్మన్ శ్రీ వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో హాజరయ్యారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాయిక ల్ శ్రీనివాస్, పురుషోత్తం రెడ్డి,కాంగ్రెస్ నేతలు జితేందర్ రెడ్డి,అగ్గనూర్ విశ్వం,కట్ట వెంకటేష్ గౌడ్, సర్వర్ పాషా,సర్పంచులు కొమ్ము కృష్ణ,ఆర్ బాబు నాయిక్,జిల్లా గిరిజన విభాగం అధ్యక్షుడు శ్రీను నాయిక్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం షాద్ నగర్ నియోజక వర్గం చైర్మెన్ జాంగారి రవి,సింగిల్ విండో చైర్మెన్ అంబటి ప్రభాకర్,సింగిల్ విండో వైస్ చైర్మెన్ తుపాకుల శేఖర్ ముదిరాజ్,కాంగ్రెస్ నాయకులు లింగారెడ్డి గూడ ఉప సర్పంచ్ అశోక్,నేతాలు అన్నారం రాములు గౌడ్, వెల్ జర్ల సీనియర్ నేత జాంగారి జంగయ్య, జమాల్ పుర్ చందు లాల్,కత్తి చంద్ర శేఖర్ అప్ప,నాని,జెట్టని మహేందర్,ఎంబడి అంజి యాదవ్,గడ్డం జంగయ్య,కటి కేల తిరుపతి యాదవ్,కావలి నర్సింహులు, కావలియాదయ్య హరిచందర్,కావలి బాల నర్సింహులు,మట్ట వెంకటేష్ గౌడ్,యాదయ్య,కృష్ణ య్యా,రాజు,రఘు నాయిక్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజినెస్

## ఐఏఎఫ్ కాంట్రాక్టు లభిస్తే.. భారత్‌లో విమానాల తయారీ!



**వాషింగ్టన్/ఢిల్లీ:** భారత వాయుసేన (ఐఏఎఫ్) కోసం మధ్య తరహా రవాణా విమానాల సరఫరా కాంట్రాక్ట్ కనుక తమకు లభిస్తే, భారత్‌లో తమ ఉత్పత్తి సామర్థ్యాలను మరింత విస్తరించేందుకు సిద్ధంగా ఉన్నామని అమెరికా దిగ్గజ సంస్థ లాక్‌హీడ్ మార్టిన్ సీనియర్ అధికారి వెల్లడించారు. 60 మధ్య తరహా రవాణా విమానాలు కొనుగోలు చేసేందుకు 10.5 బిలియన్ డాలర్ల (సుమారు రూ.లక్ష కోట్ల) అంచనా వ్యయంతో, మనదేశం ఆగస్టులో టెండర్ జారీ చేసింది. ఈ కాంట్రాక్ట్ కోసం టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ (టీఏఎస్‌ఎల్), మహీంద్రా గ్రూప్, అదానీ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్, హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్‌ఏఎల్), రిలయన్స్ డిఫెన్స్ సంస్థలు పోటీలో ఉన్నాయి. ఈ భారతీయ సంస్థలు అంతర్జాతీయ విమాన తయారీ సంస్థలతో భాగస్వామ్యం కుదుర్చుకుని, ఈ ప్రాజెక్టు బిడ్డింగ్‌లో పాల్గొంటున్నాయి.

**హైదరాబాద్‌లో ఇప్పటికే**

లాక్‌హీడ్ మార్టిన్‌కు టీఏఎస్‌ఎల్‌తో దీర్ఘకాలంగా భాగస్వామ్యం ఉంది. హైదరాబాద్-వడోదరలో టాటాతో కలిసి సంయుక్తంగా నెలకొల్పిన టాటా లాక్‌హీడ్ మార్టిన్ ఏరోస్ట్రక్చర్స్ లిమిటెడ్ (టీఎల్ఎంఏఎల్) ప్లాంట్లున్నాయి. సీ-130జే విమానాలకు వివిధ విడిభాగాలు, వెనుక భాగంలోని నిర్మాణాలను తయారు చేస్తున్నట్లు లాక్‌హీడ్ మార్టిన్ గ్లోబల్ బిజినెస్ డెవలప్‌మెంట్ - స్ట్రాటజీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ డాన్ టెన్నీ తెలిపారు. కొత్త ఆర్డర్ లభిస్తే ఈ సామర్థ్యాన్ని మరింత విస్తరించనున్నట్లు ఆయన చెప్పారు. విమానాల తయారీతో పాటు ఇతర కార్యకలాపాలు కూడా భారత్‌లోనే జరిగేలా చూస్తామన్నారు. లాక్‌హీడ్ మార్టిన్ ప్రతిపాదన ప్రకారం మొత్తం 60 విమానాల్లో 12 విమానాలను పూర్తిగా సిద్ధం చేసిన స్థితిలో భారత్‌కు అందిస్తారు. మిగిలిన 48 విమానాలను భారత్‌లోనే తయారు చేస్తామని కంపెనీ ప్రతిపాదించింది. భారత వైమానిక దళం (ఐఏఎఫ్) ఇప్పటికే వినియోగిస్తున్న 12 సీ-130జే విమానాలను కూడా అధునాతన కాన్ఫిగరేషన్‌కు అప్‌గ్రేడ్ చేస్తామనీ లాక్‌హీడ్ మార్టిన్ ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదన అమలైతే, ఐఏఎఫ్ వద్ద ఒకే రకమైన అధునాతన కాన్ఫిగరేషన్ కలిగిన మొత్తం 72 విమానాలుంటాయి. ప్రస్తుతం ఐఏఎఫ్ వినియోగిస్తున్న సీ-130జే విమానాలు ఇప్పటివరకు 58,000కు పైగా విమాన ప్రయాణ గంటలను పూర్తి చేశాయి. లద్దాఖ్‌లోని అత్యంత ఎత్తైన ప్రాంతాల్లో ఇవి కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. నేపాల్‌లో వరదల సమయంలో సహాయక చర్యలు, 2023లో సూడాన్‌లో చిక్కుకున్న భారతీయులను స్వదేశానికి తరలించే ఆపరేషన్ వంటి కీలక మిషన్లలో ఈ విమానాలను ఉపయోగించారు.

# ప్రాపర్టీ రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ మధ్య తేడా ఏంటి?

**రిజిస్ట్రేషన్**

మీరు ఏదైనా స్థిరాస్తి కొన్నప్పుడు ప్రభుత్వం వద్ద నమోదు ద్వారా చట్టబద్ధంగా దాని యాజమాన్య హక్కుల్ని బదిలీ చేసుకోవడం అవసరం. కేవలం కొన్నదేగాక, మీకు వారసత్వంగా వచ్చినా, బహుమతి రూపం లో అందినా, వీలునామా ద్వారా సంక్రమించినా ప్రాపర్టీ రిజిస్ట్రేషన్ తప్పనిసరి. ప్రాపర్టీ యజమాని బదిలీ చేస్తే తప్ప.. మీరు సదరు ఆస్తికి యజమాని కాలేరుమరి. ఇక ఆస్తి విలువ రూ.100 దాటితే భారతీయ రిజిస్ట్రేషన్ చట్టం-1908లోని సెక్షన్ 17 కింద ఆ ఆస్తిని రిజిస్టర్ చేయించాల్సిందే. సేల్ డీడ్, వీలునామా, గిఫ్ట్ డీడ్ తదితర యాజమాన్య ధ్రువీకరణ పత్రాలతోపాటు ఆధార్ ఇతర గుర్తింపు పత్రాలు ఇందుకు అవసరమవుతాయి. స్థిరాస్తి ఎక్కడ ఉన్నదో ఆ పరిధిలోని సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్‌లో సాక్షుల సమక్షంలో కొన్నవారు, అమ్మినవారు సంబంధిత డాక్యుమెంట్లను సమర్పించి రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చు. అయితే పేర్కొన్న రిజిస్ట్రేషన్ ఫీజు, స్టాంప్ డ్యూటీలను చెల్లించాల్సి ఉంటుంది.

**మ్యూటేషన్**

ప్రభుత్వ భూ రెవిన్యూ రికార్డుల్లో ఆస్తి యజమాని పేరును మార్చడమే మ్యూటేషన్ ప్రక్రియ. ప్రాపర్టీ రిజిస్ట్రేషన్ పూర్తయ్యాకే మ్యూటేషన్‌కు వీలుంటుంది. సంబంధిత పత్రాలను సమర్పించి, మ్యూటేషన్ ఫీజు చెల్లిస్తే స్థానిక మున్సిపల్ కార్యాలయాల్లో పని జరుగుతుంది. ఆస్తి పన్ను, నీరు, విద్యుత్తు, గ్యాస్ కనెక్షన్ల కోసం కూడా ఇది తప్పనిసరి.




తర్వాత రోజుల్లో కొన్న ఆస్తిని తిరిగి అమ్ముకోవాలన్నా ఈ మ్యూటేషన్ ముఖ్యం. పైగా ఈ ప్రాపర్టీ రిజిస్ట్రేషన్, మ్యూటేషన్‌లు ఆస్తుల తగాదాలనూ నివారించగలవు.

## ఈఎంఐలు భారం కానున్నాయా? ఆర్‌బీఐ వడ్డీ రేట్లు పెంచే ఛాన్స్

**ముంబయి:** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలకమైన రెపోరేటును పెంచే అవకాశం ఉంది. అక్టోబర్ నెల ద్రవ్యపరపతి విధాన సమీక్షలో రెపోరేటును 0.25 శాతం మేర పెంచుతూ నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని ఆర్థిక విశ్లేషకులు, బ్యాంకర్లు అభిప్రాయపడుతున్నారు. పశ్చిమాసియాలో అనిశ్చిత పరిస్థితుల కారణంగా నెలకొన్న ద్రవ్యోల్బణ భయాలకు తోడు, ఇతర కేంద్ర బ్యాంకులు వడ్డీ రేట్లు సవరిస్తుండడమే ఇందుక్కారణమని పేర్కొంటున్నారు. ఒకవేళ విశ్లేషకులు ఊహించినట్లే ఆర్‌బీఐ వడ్డీ రేట్లు సవరిస్తే.. రెపోరేటుతో ముడిపడి ఉన్న గృహ, వాహన రుణాలు ప్రియం కానున్నాయి. ఆ మేర నెలవారీ చెల్లించే ఈఎంఐలు భారం కానున్నాయి. 2023 ఫిబ్రవరిలో చివరిసారిగా ఆర్‌బీఐ వడ్డీ రేట్లను పెంచింది. దీంతో అప్పట్లో రెపోరేటు 6.50 శాతానికి చేరింది. ఆపై 2023-24లో స్థిరంగా కొనసాగించింది. 2025లో వరుసగా వడ్డీ రేట్లు తగ్గించిన ఆర్‌బీఐ.. పశ్చిమాసియా పరిస్థితుల నేపథ్యంలో స్థిరంగా కొనసాగిస్తోంది. ప్రస్తుతం రెపో రేటు 5.25 శాతంగా ఉంది. అక్టోబర్ నెలకు సంబంధించిన ఎంపీసీ భేటీలో రెపోరేటుపై నిర్ణయం తీసుకోనుంది. బుధవారం నిర్ణయం వెలువడనుంది.

**పాత ప్రీమియం కార్లను కొనేద్దాం**

ప్రపంచవ్యాప్తంగా ఉన్న కేంద్ర బ్యాంకులతో సమానంగా ఆర్‌బీఐ కూడా వడ్డీ రేట్లు సవరించవచ్చని పలువురు ఆర్థిక నిపుణులు పేర్కొన్నారు. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, వృద్ధి ఊపందుకోవడం వంటివి ఇందుకు కారణాలని చెబుతున్నారు. ముఖ్యంగా పశ్చిమాసియాలో మరోసారరి ఉద్రిక్తతలు తలెత్తడం వల్ల ఇంధనం, కమొడిటీ ధరలు పెరుగుతున్నాయని, దీనివల్ల మరోసారి రెపోరేటు పెంచొచ్చని అభిప్రాయపడుతున్నారు. పీటీఐ నిర్వహించిన పోల్‌లో మెజారిటీ ఆర్థిక నిపుణులు ఇదే తరహా అభిప్రాయం వ్యక్తంచేశారు. అయితే, మరోసారి స్టేటస్ కో కొనసాగించే అవకాశమూ లేకపోలేదని మరో ఆర్థికవేత్త అభిప్రాయపడ్డారు. డిమాండ్ ఆధారిత ద్రవ్యోల్బణం ఇంకా ఊపందుకోని కారణంగా మరికొంతకాలం వేచి చూసే ధోరణిని ఆర్‌బీఐ అవలంబించొచ్చని అభిప్రాయం వ్యక్తంచేశారు.




# ఖతార్‌లో కలుద్దాం..

## అట్టహాసంగా ముగిసిన ఆసియా గేమ్స్

**నగోయా (జపాన్) :** రెండు వారాల పాటు వేలాది మంది ఆసియా క్రీడాకారుల హోరాహోరీ పోరాటాలకు వేదికగా నిలిచిన 20వ ఆసియా గేమ్స్‌కు తెరపడింది. నగోయాలోని మిజుహో పార్క్ అథ్లెటిక్ స్టేడియంలో ఆదివారం సాయంత్రం 90 నిమిషాల పాటు సాగిన ముగింపు వేడుకలు కనువిందు చేశాయి. ఒలింపిక్ కౌన్సిల్ ఆఫ్ ఆసియా (ఓసీఏ) అధ్యక్షుడు షేక్ జోఆన్ బిన్ హమద్ అల్ థానీ క్రీడలు ముగిసినట్లు అధికారికంగా ప్రకటించారు. అనంతరం ఓసీఏ పతాకాన్ని 2030 ఎడిషన్‌కు ఆతిథ్యం ఇచ్చే ఖతార్‌లోని దోహా నగర ప్రతినిధులకు అధికారికంగా అందజేశారు. ఖతార్ హైజంప్ దిగ్గజం ముతాజ్ బార్షిమ్ నుంచి ఈక్వెస్ట్రియన్ రైడర్ జాసిమ్ అల్ కువారీ ఆసియాడ్ పతాకాన్ని స్వీకరించాడు.ముగింపు వేడుకలకు ప్రధాన ఆకర్షణగా నిలిచిన అథ్లెట్ల పరేడ్‌లో భారత ట్రాప్ షూటర్ నీరూ ధండా త్రివర్ణ పతాకాన్ని చేతిలో పట్టుకుని ముందు నడిచింది. తెలుపు, నీలం రంగు దుస్తులు ధరించిన సుమారు 30 మంది భారత అథ్లెట్లు, అధికారులు ఈ మార్చ్‌పాస్ట్‌లో పాల్గొన్నారు. 'వన్ ఆసియా' అనే ఇతివృత్తంతో రూపొందించిన వేదికపై జపాన్ సాంప్రదాయ 'బాన్-ఒడోరి' నృత్యాలు, 'మత్సుకెన్ సాంబా2' ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.



**ఆరంభ లోపాలను దాటి**

ఈసారి ఆసియా క్రీడల నిర్వహణలో జపాన్ భిన్నమైన వ్యూహాన్ని అనుసరించింది. భారీ ఖర్చులతో ప్రత్యేకంగా అథ్లెట్స్ విలేజ్‌లు, కొత్త స్టేడియంలు నిర్మించకుండా.. అందుబాటులో ఉన్న వేదికలు, తాత్కాలిక నిర్మాణాలతో తక్కువ ఖర్చుతో క్రీడలను నిర్వహించింది. ఆరంభంలో హోటల్ వసతి సమస్యలు, రవాణా ఆలస్యం, అక్రిడిటేషన్ గందరగోళం ఎదురైనప్పటికీ.. నిర్వాహకులు త్వరగానే లోపాలను సరిదిద్ది పోటీలను విజయవంతంగా ముగించారు. 45 దేశాల నుంచి దాదాపు 11 వేల మంది అథ్లెట్లు పాల్గొన్న పోటీల్లో 54 ప్రపంచ రికార్డులు, 89 ఆసియా రికార్డులు బ్రేక్ అవడంతో ఈ ఆసియాడ్ సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది.

## డివిలియర్స్ విధ్వంసం.. విండీస్‌పై సౌతాఫ్రికా భారీ స్కోరు



వరల్డ్ చాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ (డబ్ల్యూసీఎల్) 2026 టోర్నీలో భాగంగా వెస్టిండీస్ చాంపియన్స్‌తో జరుగుతున్న టీ20 మ్యాచ్‌లో సౌతాఫ్రికా చాంపియన్స్ భారీ స్కోరు సాధించింది. కెప్టెన్ ఏబీ డివిలియర్స్ (39 బంతుల్లో 70; 4 ఫోర్లు, 5 సిక్సర్లు), ఓపెనర్ రిచర్డ్ లెవీ (39 బంతుల్లో 87; 5 ఫోర్లు, 8 సిక్సర్లు) భారీ అర్ధశతకాలతో విధ్వంసం సృష్టించారు. వీరిద్దరి బీభత్సం ధాటికి సౌతాఫ్రికా చాంపియన్స్ 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 242 పరుగులు చేసింది. చివర్లో సారెల్ ఎర్వీ (23) ధాటిగా ఆడాడు. వెస్టిండీస్ చాంపియన్స్ బౌలర్లలో దేవ్ మొహమ్మద్ రెండు వికెట్లు తీయగా, ఫిడెల్ ఎడ్వర్డ్స్, రెయాడ్ ఎమ్రిట్, డ్వేన్ బ్రావో తలా ఒక వికెట్ తీశారు. ముందుగా రిచర్డ్ లెవీ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. ఫోర్లు, సిక్సర్లతో మైదానం హోరెత్తించాడు. అగ్నికి వాయువు తోడైనట్లు లెవీకి డివిలియర్స్ జత కలవడంతో స్కోరుబోర్డు ఉరకలెత్తింది. ఈ ఇద్దరు రెండో వికెట్‌కు 42 బంతుల్లోనే 104 పరుగులు సాధించి సౌతాఫ్రికా భారీ స్కోరుకు బాటలు వేశారు. లెవీ ఔటైనప్పటికీ, సారెల్ ఎర్వీతో కలిసి డివిలియర్స్ జట్టు స్కోరును 200 దాటించాడు.

## స్పోర్ట్స్

## ముకేష్ వికెట్ల వేట.. 30వసారి 'ఇరానీ' విజేతగా రెస్టాఫ్ ఇండియా..!



భారత వన్డే జట్టులో చోటు కోల్పోయిన రిషభ్ పంత్ దేశవాళీ క్రికెట్‌లో సత్తా చాటాడు. ఆటగాడిగా ధనాధన్ బ్యాటింగ్‌తో అలరించే పంత్ ఈసారి కెప్టెన్‌గా రెస్టాఫ్ ఇండియా(=వర్ నాట ×అఃఋ)కు టైటిల్ అందించాడు. ఇరానీ కప్ (×ఖీఋఅఅ జఋజూ) ఫైనల్లో ముకేశ్ కుమార్(2-84, 33-6) ఎనిమిది వికెట్లతో విరచుకుపడగా.. పంత్ సారథ్యంలోని రెస్టాఫ్ ఇండియా 167 పరుగుల తేడాతో జమ్ము కశ్మీర్‌ను ఓడించింది. దాంతో రికార్డు స్థాయిలో ముప్పయ్యోసారి ట్రోఫీని ముద్దాడింది. ఇరానీ ట్రోఫీ 2026-27 ఫైనల్లో రెస్టాఫ్ ఇండియా అదరగొట్టింది. రెండో ఇన్నింగ్స్‌లో ఓపెనర్ సనత్ సాంగ్వన్(55) అర్ధ శతకంతో శుభారంభమివ్వగా.. స్మరణ్ రవిచంద్రరన్(135) సూపర్ సెంచరీతో కదం తొక్కాడు. అనంతరం 279 పరుగుల ఛేదనలో జమ్ము కశ్మీర్ బ్యాటర్లను పేసర్ ముకేశ్ కుమార్ (2-84, 33-6) వణికించాడు. బుల్లెట్ బంతులతో నిప్పులు చెరిగిన ముకేశ్ ఏకంగా ఆరుగుని ఔట్ చేసి ప్రత్యర్థిని కోలుకోలేని దెబ్బతీశాడు. దాంతో.. జమ్ము 111 రన్స్‌కే కుప్పకూలింది. ఆల్‌రౌండ్ షోతో కనబరిచి 167 పరుగుల తేడాతో గెలుపొందిన రెస్టాఫ్ ఇండియా 30వ సారి ఈ టోర్నీలో ఛాంపియన్‌గా నిలిచింది. తద్వారా జట్టుకు ట్రోఫీ కట్టబెట్టిన రెండో వికెట్ కీపర్‌గా పంత్ గుర్తింపు సాధించాడు. ఖతర్నాక్ శతకంతో విజయంలో భాగమైన స్మరణ్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా ఎంపికయ్యాడు.



# విశ్వక్‌సేన్ 'కల్ట్' విడుదల అప్పుడే

విశ్వక్‌సేన్ స్వీయ దర్శకత్వంలో నటిస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'కల్ట్'. తారక్ సినిమా పతాకంపై సందీప్ కాకరాల భారీ టెక్నాలజీతో నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్‌ని పూర్తి చేసుకున్నది. హైదరాబాద్ ఆర్ఎఫ్‌సీలో నిర్మించిన భారీసెట్‌లో వందలాది మోడల్స్‌తో 40–50 రోజుల పాటు జరిగిన కీలక సన్నివేశాల చిత్రీకరణతో షూటింగ్ పూర్తయిందని మేకర్స్ తెలిపారు. భారతీయ భాషలతోపాటు విదేశీ భాషల్లో కూడా ఈ సినిమాను విడుదల చేస్తున్నామని, ఈనెల 30న ప్రపంచవ్యాప్తంగా 'కల్ట్' విడుదల కానున్నదని మేకర్స్ చెప్పారు. గాయత్రి భరద్వాజ్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి మురళీశర్మ, శ్రీకాంత్ అయ్యంగార్, తారక్ పొన్నప్ప, ప్రజ్ఞ ఇతరపాత్రధారులు. ఈచిత్రానికి మాటలు: తరుణ్‌భాస్కర్, సౌండ్ డిజైన్: 'యానిమల్'ఫేం సచిన్.

# ఓ వైపు శాంతం మరోవైపు రౌద్రం

ప్రస్తుతం సాయిపల్లవికి మహర్దశ నడుస్తున్నది. ఒక కథానాయికగా దేశవ్యాప్తంగా తిరుగులేని గుర్తింపు రావడం అరుదైన విషయం. అన్ని భాషలకు చెందిన ప్రేక్షకులూ తమ హీరోయిన్‌గా ఓన్ చేసుకోవడం ఈ మధ్య సాయిపల్లవి విషయంలోనే జరిగిందని చెప్పక తప్పదు. వచ్చే నెలలో రెండు వారాల తేడాతో ఆమె సినిమాలు రాబోతున్నాయి. వాటిలో మొదటిది నితీష్ తివారీ 'రామాయణ: పార్ట్ 1'. ఈ పాన్ ఇండియా పౌరాణిక దృశ్యకావ్యంలో సాయిపల్లవి సీతామహాసాధ్విగా కనిపించనున్నారు. సరిగ్గా ఈ సినిమా విడుదలైన రెండు వారాలకు, అంటే.. నవంబర్ 20న ధనుష్ హీరోగా రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వంలో రూపొందుతున్న 'ఓం: చాప్టర్ 1' విడుదల కానున్నది. ఇందులో సాయిపల్లవిది కీలకమైన పాత్ర. యాక్షన్, ఎమోషన్స్‌తో ఆమె పాత్ర సాగుతుందని సమాచారం. రెండు వారాల గ్యాప్‌తో రెండు పొంతన లేని పాత్రల ద్వారా ప్రేక్షకులకు భిన్నమైన అనుభూతిని సాయిపల్లవి పంచనున్నదని సినీవర్గాలు అంటున్నాయి. ఈ ప్రయత్నాలు రెండూ ఫలిస్తే.. సాయిపల్లవి క్రేజ్ దేశవ్యాప్తంగా మరింత పెరగడం ఖాయమని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.



# మట్టితో మమేకమైన కూలీ కథ

హీరో శర్వానంద్ నటిస్తున్న ఇంటెన్స్ పీరియడ్ యాక్షన్ డ్రామా 'భోగి'. సంపత్‌నంది దర్శకుడు. కేకే రాధామోహన్ నిర్మాత. ఈ సినిమా షూటింగ్ చివరి దశకు చేరుకున్నది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా జరుగుతున్నాయి. ప్రమోషన్స్‌లో భాగంగా ఈసినిమా టీజర్‌ని ఆదివారం మేకర్స్ విడుదల చేశారు. గ్రామీణ జానపద శైలిలో సాగే వాయిస్ ఓవర్‌తో టీజర్ మొదలైంది. బొగ్గుల గుట్ట అనే గ్రామాన్ని అక్కడి నాగరికతనూ, పగలు, ప్రతీకారాలు, భక్తి, మూఢ విశ్వాసాల నేపథ్యంలో టీజర్ సాగింది. శర్వా రఫ్ అండ్ రగ్డ్ లుక్‌లో మట్టితో మమేకమైన ఓ సాధారణ కూలీగా కనిపించారు. అనుపమ పరమేశ్వరన్ పాత్ర కూడా సీరియస్ మోడ్‌లో ఆసక్తిని రేకెత్తించేలా ఉన్నది. 1960ల ప్రారంభంలో తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దులోని ఓ కల్పిత గ్రామం నేపథ్యంలో సాగే ఈ కథను దర్శకుడు సంపత్‌నంది ఎంతో సహజంగా, నేటివిటీతో తెరకెక్కిస్తున్నట్టు టీజర్ చెబుతున్నది. రా, ఇంటెన్స్, రూటెడ్ ప్రపంచాన్ని టీజర్ ఆవిష్కరించింది. డింపుల్ హయాతీ మరో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: కిశోర్‌కుమార్ అరోకియా, సంగీతం: భీమ్స్ సిసిరోలియో, సమర్పణ: లక్ష్మీ రాధామోహన్, నిర్మాణం: శ్రీసత్యసాయి ఆర్ట్స్.





# 'చకోర' ఓ అమ్మ చెప్పిన కథ

శ్రవణ్, మలైకా టి వాసుపల్ జంటగా నటించిన చిత్రం 'చకోర -- లూనార్ లవ్ బర్డ్'. మంగా శ్రీనివాస్ దర్శకుడు. చింతాడ హేమారావు నిర్మాత. అక్టోబర్ 9న సినిమా థియేట్రికల్ రిలీజ్ కానున్నది. ఈ సందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్ వైజాగ్‌లో జరిగింది. ప్రముఖ దర్శకుడు శివ నిర్వాణ అతిథిగా విచ్చేసి చిత్రబృందానికి శుభాకాంక్షలు అందించారు. 'ఇదొక అమ్మ చెప్పిన ప్రేమకథ. కేవలం వర్షపునీళ్లతోనే దాహం తీర్చుకునే విశిష్టమైన పక్షి చకోర. ఆ పక్షిలాగే మనం కూడా స్వచ్ఛమైన పేమ కోసమే వేచి చూడాలని, అలాగే.. చకోర పక్షికి జాబిల్లిని చేరాలని కోరిక. దాని కోసం అలుపెరగకుండా ప్రయాణిస్తుంది. ఆ ప్రయత్నంలోనే మరణిస్తుంది. మనం కూడా చకోర పక్షిలా లక్ష్యాన్ని చేరుకునేందుకు అవిశ్రాంతంగా శ్రమించాలని ఈ సినిమా ద్వారా చెబుతున్నాం' అని దర్శకుడు మంగా శ్రీనివాస్ అన్నారు. ఈ సినిమాలో భాగం కావడం పట్ల హీరోహీరోయిన్లు శ్రవణ్, మలైకా ఆనందం వెలిబుచ్చారు. ఇంకా చిత్రబృందం అంతా మాట్లాడారు.